RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 161 | జులై 12 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 161 | July 12 Sunday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


నిజామాబాద్ లో దొంగల హల్ చల్

2

# మారణహోమం

## ఫోక్సో కేసు పెట్టారనే కక్షతో భార్యాబిడ్డల సహా ఆరుగురి దారుణ హత్య

## రాత్రంతా రక్తపాతంతో విరుచుకపడ్డ సైకో.. నిందుతుడి కోసం గాలింపు




**షాబాద్ జనసంఘర్షణ**
రంగారెడ్డి జిల్లా షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దైవాలగూడ గ్రామంలో కనీవినీ ఎరుగని రీతిలో ఒకే రాత్రి ఆరుగురిని దారుణంగా నరికి చంపిన ఘోర నరమేధం తీవ్ర కలకలం సృష్టించింది. గతంలో తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదలైన పార్వతి రాజ్‌కుమార్ (28) అనే వ్యక్తి ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నిందితుడు మొదట షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలో నివసిస్తున్న 17 ఏళ్ల మైనర్ బాలిక ఇంటికి వెళ్లాడు. ఆమెను బలవంతంగా కారులో అపహరించేందుకు ప్రయత్నించగా, అడ్డువచ్చిన బాలిక తల్లి లక్ష్మి, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో పొడిచి అక్కడికక్కడే హతమార్చాడు. ఆ తర్వాత బాలికను దైవాలగూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు వద్దకు తీసుకెళ్లి పీక కోసి దారుణంగా చంపేశాడు. నిందితుడు బాలికను బలవంతంగా తీసుకెళ్తున్న దృశ్యాలు స్థానిక సీసీటీవీ కెమెరాల్లో రికార్డు కాగా, ప్రస్తుతం ఆ ఫుటేజీ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘోరం జరిగిన కొద్దిసేపటికే, శనివారం తెల్లవారుజామున ఒంటి గంట ప్రాంతంలో రాజ్‌కుమార్ దైవాలగూడలోని తన స్వగృహానికి చేరుకున్నాడు. అక్కడ నిద్రిస్తున్న తన భార్య సరిత (33), కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కూడా కత్తితో పీకలు కోసి కిరాతకంగా అంతమొందించాడు.

➤ మిగతా 2వ పేజిలో..

# వియత్నాంలో ఘోర విషాదం

## తెలుగు రాష్ట్రాలకు చెందిన 19 మంది పర్యాటకులు జలసమాధి



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఆ దేశంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక స్పీడ్ బోట్ ఒక్కసారిగా సముద్రంలో వచ్చిన తీవ్రమైన అలల ఉధృతికి బోల్తా పడింది. ఈ ఘోర ప్రమాదంలో ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాలకు చెందిన 19 మంది పర్యాటకులు జలసమాధి అయ్యారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన ఒక మొబైల్ కంపెనీ డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు విహారయాత్ర కోసం వియత్నాం వెళ్లారు. ఈ ట్రిప్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుండి 30 మంది, తెలంగాణ నుండి 45 మంది పర్యాటకులు మొత్తం మూడు పడవల్లో సముద్ర విహారానికి వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్‌థోరు పోర్టుకు 32 మంది భారతీయులు, నలుగురు సిబ్బందితో బయల్దేరిన ఒక స్పీడ్ బోట్.. తీరానికి కేవలం 400 మీటర్ల దూరంలో ఉండగా వాతావరణ మార్పుల కారణంగా ఒక్కసారిగా తలకిందులైంది. ప్రమాద సమయంలో పర్యాటకులు ఎవరూ లైఫ్ జాకెట్లు ధరించకపోవడం, అలల ఉధృతి ఎక్కువగా ఉండటంతో ప్రాణనష్టం తీవ్రంగా ఉంది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు, వియత్నాం నేవీ సిబ్బంది, స్థానిక సహాయక బృందాలు రంగంలోకి దిగి రక్షణ చర్యలు చేపట్టాయి. ప్రమాద బారిన పడిన పలువురిని రక్షించి స్థానిక ఆసుపత్రులకు తరలించగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో కడప జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నానికి చెందిన జయశ్రీ ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసింది. మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కిషోర్ భార్య కూడా ఈ ప్రమాదంలో

➤ మిగతా 2వ పేజిలో..

# వికసిత్ భారత్ లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర

## రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్




**హైదరాబాద్ జనసంఘర్షణ**
భారతదేశంలో వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని, ఈ ప్రయాణంలో తెలంగాణ రాష్ట్రం త్వరలోనే బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా అవతరించబోతోందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన 'వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వం తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను భారీగా పెంచిందని ఆయన గుర్తుచేశారు. గతంలో యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేవలం రూ.880 కోట్ల రైల్వే బడ్జెట్ ఇస్తే, ప్రస్తుత మోదీ సర్కార్ ఒక్క తెలంగాణకే ఏటా రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందని వివరించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం ఏడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులను ప్రకటిస్తే, అందులో మూడు ప్రాజెక్టులు తెలంగాణకే దక్కడం విశేషమన్నారు. ఈ బుల్లెట్ రైళ్ల ద్వారా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు

➤ మిగతా 2వ పేజిలో..

# కాళేశ్వరం నుంచి ఎత్తిపోయడం కుదరదు

## సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి నేతలు కావాలనే ఉమ్మడిగా దుష్ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ముఖ్యంగా బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, మాజీ మంత్రి హరీశ్ రావు ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారమే ఈటల అవాస్తవాలు మాట్లాడారని ఆరోపించారు. తాము ఎంతగానో గౌరవించే ఈటల రాజేందర్.. ఇటువంటి బాధ్యతారహితమైన ప్రకటనల వల్ల తన సొంత గౌరవాన్ని పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని ఎత్తిపోయడం అస్సలు కుదరదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీణూూ) ఇచ్చిన స్పష్టమైన నివేదిక మరియు ఆదేశాల ప్రకారమే మేడిగడ్డ బ్యారేజ్ గేట్లను పూర్తిగా ఎత్తే ఉంచామని ఆయన వివరించారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుందని, అలా కాకుండా ప్రవహిస్తున్న నీటిని ఎత్తిపోయడం సాంకేతికంగా సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఒకవేళ ఎన్‌డీఎస్‌ఏ ఆదేశాలను ఉల్లంఘించి గేట్లు మూస్తే, ప్రాజెక్టు కొట్టుకుపోవడమే కాకుండా భద్రాచలం వరకు భారీ ముంపు ముప్పు పొంచి ఉంటుందని నిపుణులు హెచ్చరించినట్లు పేర్కొన్నారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటల రాజేందర్ నేరుగా కేంద్ర

➤ మిగతా 2వ పేజిలో..

# భారతదేశం, న్యూజిలాండ్ దేశాల సరికొత్త పుంతలు



**న్యూజిలాండ్ జనసంఘర్షణ**
భారతదేశం, న్యూజిలాండ్ దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న స్నేహబంధం ఇప్పుడు సరికొత్త పుంతలు తొక్కుతోందని, మున్ముందు ఈ భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం

➤ మిగతా 2వ పేజిలో..

# ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

**వాషింగ్టన్ జనసంఘర్షణ**
మెరికా, ఇరాన్ దేశాల మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరినప్పటికీ ఉద్రిక్తతలు పూర్తిగా సల్లారలేదు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు అత్యంత ఘాటైన హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ ఇరాన్ తనను హత్య చేయడానికి ప్రయత్నిస్తే, ఆ దేశంపై

➤ మిగతా 2వ పేజిలో..

# కాళేశ్వరం నుంచి ఎత్తిపోయడం కుదరదు

**మొదటిపేజీ తరువాయి..** జలశక్తి మంత్రిత్వ శాఖను, ఎన్‌డీఎస్‌ఏను కలిసి ఒప్పించి, వారి ఆధ్వర్యంలోనే నీటిని ఎత్తిపోసేందుకు అనుమతి తీసుకువస్తే తమ ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని, అవసరమైతే ఆ నిర్వహణ బాధ్యతను కూడా ఈటల, బిఆర్‌ఎస్ నేతలకే అప్పగిస్తామని సీఎం సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలు గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే మొదలయ్యాయని రేవంత్ రెడ్డి రికార్డులతో సహా వివరించారు. 2019 జూన్ 21న ప్రాజెక్టు ప్రారంభించిన కేవలం 11 నెలల్లోనే అంటే.. 2020 మే 18వ తేదీన మేడిగడ్డ నిర్మాణంలో తీవ్ర లోపాలు ఉన్నాయంటూ ఈఈ రమణారెడ్డి అప్పటి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తుచేశారు. ఆ లోపాలను సకాలంలో సవరించకుండా నిర్లక్ష్యం వహించడం వల్లే బ్యారేజ్ కుప్పకూలే స్థితికి చేరిందన్నారు. ఆ తర్వాత 2022 జులై 14న వచ్చిన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ పూర్తిగా దెబ్బతిందని, అది ఇప్పటికీ వినియోగంలోకి రాలేదని చెప్పారు. అనంతరం 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయినప్పుడు, కేసీఆర్ సీఎంగా ఉన్న కాలంలోనే ఎన్‌డీఎస్‌ఏ కమిటీ ఏర్పాటయిందని ప్రస్తావించారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం మరియు నిర్వహణ లోపాల వల్లే మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు ఏమాత్రం అనుకూలం కావని ఎన్‌డీఎస్‌ఏ తన ప్రాథమిక, తుది నివేదికల్లో తేల్చిచెప్పిందని సీఎం స్పష్టం చేశారు. అలాగే పట్టిసీమ ప్రాజెక్టు విషయమై తమపై బురదజల్లాలని చూస్తున్న హరీశ్ రావుకు, పోలవరం పూర్తయ్యే వరకే పట్టిసీమను నిర్మించుకున్నామనే కనీస అవగాహన లేదా అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిపక్షాల అబద్ధాలను తిప్పికొడుతూ, తాము ఎల్లప్పుడూ ప్రజల ముందు వాస్తవాలనే ఉంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

మరణించగా, అపస్మారక స్థితిలోకి వెళ్లిన కిషోర్‌కు ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కడపకు చెందిన మరో డిస్ట్రిబ్యూటర్ నయీం ప్రమాద సమయంలో ఒడ్డునే ఉండటంతో తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ప్రమాద వార్త తెలియడంతో తెలుగు రాష్ట్రాల్లోని వారి బంధువులు, స్నేహితుల్లో తీవ్ర ఆందోళన, విషాద ఛాయలు అలముకున్నాయి.

# వియత్నాంలో ఘోర విషాదం

**మొదటిపేజీ తరువాయి..** ఈ ఘోర ఉదంతంపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ఠ) ద్వారా స్పందిస్తూ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. స్థానిక అధికారులతో కలిసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్లు ముమ్మరంగా సాగుతున్నాయని పేర్కొంది. బాధితుల వివరాలు తెలుసుకోవడానికి, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం, సహాయం అందించడానికి భారత మిషన్ వియత్నాంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను, హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసింది. మృతదేహాలను వీలైనంత త్వరగా స్వదేశానికి తరలించేందుకు వియత్నాం అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. స్థానిక అధికారుల దర్యాప్తు పూర్తయిన తర్వాత ఈ ప్రమాదానికి సాంకేతిక లోపమా, లేక ప్రతికూల వాతావరణమా అనే పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికానున్నాయి.

## వికసిత్ భారత్ లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర

**మొదటిపేజీ తరువాయి..** నగరాలను అనుసంధానిస్తూ ప్రత్యేక కారిడార్ రానుందని తెలిపారు. ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే నగరాల మధ్య ప్రయాణ సమయం ఊహించని విధంగా తగ్గిపోతుందని కేంద్రమంత్రి వివరించారు. దీనివల్ల హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు, ముంబైకి 2 గంటల 20 నిమిషాలు, అలాగే చెన్నైకి కేవలం రెండు గంటల్లోనే చేరుకోవచ్చని స్పష్టం చేశారు. దేశ రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల పూర్తి క్రెడిట్ ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. బుల్లెట్ రైళ్లతో పాటు దేశీయ సాంకేతికతతో రూపొందిన వందేభారత్ రైళ్లు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో సేవలందిస్తున్నాయని, ఇప్పటికే తెలంగాణకు ఐదు వందేభారత్ రైళ్లు రాగా, త్వరలోనే మరిన్ని సేవలు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. మరోవైపు దేశవ్యాప్తంగా రైల్వే మౌలిక వసతుల ఆధునికీకరణ అత్యంత వేగంగా సాగుతోందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా దేశంలోని 1,300 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తుండగా, ఇప్పటికే 260 స్టేషన్ల పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఈ మహాయజ్ఞంలో భాగంగా తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌తో పాటు మరో 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేసిందని వివరించారు. గత 12 ఏళ్ల కాలంలో దేశవ్యాప్తంగా 36,000 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌లను నిర్మించడంతో పాటు, 2,700 కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌ను పూర్తి చేశామని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో 99.4 శాతం విద్యుద్దీకరణ ప్రక్రియ పూర్తయిందని, దీనివల్ల రైల్వే రంగులో డీజిల్‌పై ఆధారపడటం దాదాపు పూర్తిగా తగ్గిపోయిందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

# ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

**మొదటిపేజీ తరువాయి..** ఊహించని రీతిలో క్షిపణుల వర్షం కురిపించి ఇరాన్‌ను పూర్తిగా అంతం చేస్తామని సొంత సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్' (ఠతీబ్త్ర ౹ాశీఎఱబ్ఱ్రీ) ద్వారా స్పష్టం చేశారు. ఇందుకోసం ఇప్పటికే వెయ్యి క్షిపణులను సిద్ధం చేసి ఉంచామని, అవసరమైతే అంతకంటే ఎక్కువ భారీ ప్రతీకార దాడులు జరుగుతాయని పేర్కొన్నారు. నన్ను చంపాలని చూస్తే భారీ విధ్వంసం తప్పదని, ఇరాన్‌లోని అన్ని కీలక ప్రాంతాలను, సైనిక స్థావరాలను ధ్వంసం చేయడానికి అమెరికా సైన్యానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ వెల్లడించారు. ఒకవేళ ఇరాన్ తనను చంపడంలో సఫలమైతే, ఆ దేశంపై ఇంతకు ముందెన్నడూ లేనంత స్థాయిలో బాంబుల వర్షం కురిపించాలని సైన్యానికి ముందే సూచించానని, అయితే టెహ్రాన్ తనపై చేసే ప్రయత్నాల్లో విఫలమవుతుందని ఆశిస్తున్నానని మీడియా సమావేశంలో కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు.

ఇటీవల హోర్ముజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న నౌకలపై ఇరాన్ దాడులు చేయడం, దానికి ప్రతిగా అమెరికా క్షిపణుల వర్షం కురిపించడంతో పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఈ ఘర్షణల అనంతరం ఉభయ దేశాల మధ్య ఒక డీల్ ముగిసిందని ట్రంప్ ప్రకటించినప్పటికీ, ఇరాన్ మాత్రం భిన్నంగా స్పందించింది. అమెరికా చర్చలను కోరిందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఇరాన్, కుదిరిన ఒప్పందాలను అమెరికా ఉల్లంఘిస్తే తాము దీటుగా స్పందిస్తామని హెచ్చరించింది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ ఈ అంశంపై మాట్లాడుతూ.. కేవలం ఇరాన్ లొంగిపోవడంతోనే యుద్ధం ముగిసిపోదని, తమను తాము రక్షించుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. యుద్ధానికి సిద్ధంగా ఉన్నవారే అమెరికాతో చర్చలు జరపగలరని, అమెరికన్లు ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ప్రతిఘటన తప్పదని ఆయన తేల్చి చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత సంక్లిష్టంగా మార్చింది.

## నిజామాబాద్‌లో దొంగల హల్ చల్

నిజామాబాద్ జిల్లాలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఒకే రాత్రి వరుస చోరీలకు పాల్పడి తీవ్ర హల్‌చల్ సృష్టించింది. కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే ఈ ముఠా నాలుగు వేర్వేరు ప్రాంతాలలో దోపిడీలకు ఒడిగట్టింది. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక టాటా సుమో వాహనంలో వచ్చిన నలుగురు దొంగలు, మొదట పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాలోని ఒక అపార్ట్‌మెంట్‌లో చోరీకి పాల్పడ్డారు. అక్కడ దోపిడీ ముగించుకుని నిజామాబాద్ జిల్లాలోకి ప్రవేశించిన ఈ ముఠా, తెల్లవారుజామున ఆర్మూర్ పట్టణంలోని ఒక మెడికల్ షాప్ షట్టర్‌ను ధ్వంసం చేసి అందులో దాచి ఉంచిన సుమారు లక్షన్నర రూపాయల నగదును దోచుకుంది.

ఆర్మూర్ పట్టణంలో దొంగతనం ముగిసిన తర్వాత ఈ ముఠా తమ వాహనంలో తెల్లవారుజామున 4:55 గంటల ప్రాంతంలో శ్రీనగర్ కాలనీకి చేరుకుంది. అక్కడ లక్ష్మి అనే మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడును బలవంతంగా తెంపుకుని వేగంగా పరారయ్యారు. అంతటితో ఆగకుండా, ఈ దోపిడీ ముఠా ఉదయం 5:25 గంటల సమయంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతానికి చేరుకుంది. అక్కడ తన ఇంటి ముందు వాకిలి ఊడుస్తున్న ఒక మహిళను లక్ష్యంగా చేసుకుని, ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడుతో పాటు ఒక చెవికమ్మను లాక్కున్నారు. దొంగలు ఆమె రెండో చెవికమ్మను కూడా లాక్కునేందుకు ప్రయత్నించగా, బాధితురాలు గట్టిగా కేకలు వేసింది. ఆమె అరపులు విని భర్త ఇంట్లో నుంచి బయటకు పరిగెత్తుకుంటూ రావడంతో, దొంగలు వెంటనే తమ టాటా సుమో వాహనంలో అక్కడి నుంచి పారిపోయారు.

ఈ వరుస దోపిడీలపై సమాచారం అందుకున్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) పి. సాయి చైతన్య వెంటనే ఘటనా స్థలాలకు చేరుకుని పరిస్థితిని క్షుణ్నంగా పరిశీలించారు. బాధితులతో నేరుగా మాట్లాడి జరిగిన ఘటనల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ దొంగతనాల శైలిని బట్టి మహారాష్ట్రకు చెందిన అంతర్రాష్ట్ర దోపిడీ ముఠానే ఈ ఘాతుకాలకు పాల్పడి ఉంటుందని పోలీసులు బలంగా అనుమానిస్తున్నారు. కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సీపీ సాయి చైతన్య, నిందితులను వీలైనంత వేగంగా పట్టుకోవాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు. చోరీలు జరిగిన ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్నంగా విశ్లేషించి సాంకేతిక ఆధారాల సహాయంతో దొంగలను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తూ కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా డయల్ 100కు గానీ సమాచారం అందించాలని సీపీ పిలుపునిచ్చారు.

# భారతదేశం, న్యూజిలాండ్ దేశాల సరికొత్త పుంతలు

**మొదటిపేజీ తరువాయి..** వ్యక్తం చేశారు. న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా రెండో రోజు శనివారం ఆక్లాండ్‌లో ఏర్పాటు చేసిన భారీ ప్రవాస భారతీయుల సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య బంధం కేవలం అధికారికమైనది మాత్రమే కాదని.. స్నేహం, పరస్పర విశ్వాసం, సాంస్కృతిక విలువలు, ఉజ్వల భవిష్యత్తు కోసం చేసుకున్న ఉమ్మడి నిబద్ధతపై ఆధారపడి నిర్మితమైందని స్పష్టం చేశారు. న్యూజిలాండ్ సాంప్రదాయంలో అత్యంత విశిష్టమైన 'వాకా' (సాంప్రదాయ పడవ) గురించి ప్రస్తావిస్తూ.. ఇది కేవలం ఒక పడవ మాత్రమే కాదని, రెండు దేశాల ఉమ్మడి ప్రయాణానికి ప్రతీక అని అభివర్ణించారు. ఈ సరికొత్త స్వర్ణయుగ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతం కాబోతోందని, దానికి ప్రధాన కారణం తాను కాదని, న్యూజిలాండ్‌లో స్థిరపడిన ప్రవాస భారతీయుల నిరంతర శ్రమ, కృషేనని ప్రధాని కొనియాడారు. ఆక్లాండ్, వెల్లింగ్టన్ నుండి క్రిస్ట్‌చర్చ్, క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ ప్రయాణానికి నిజమైన నావికులని ఆయన ప్రశంసించారు.

న్యూజిలాండ్ దేశం భారతీయుల ప్రతిభను ఎల్లప్పుడూ గుర్తిస్తూ, వారికి ఉన్నతమైన అవకాశాలు కల్పిస్తోందని ప్రధాని మోదీ కొనియాడారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న నిఖిల్ రవిశంకర్, మాజీ గవర్నర్ జనరల్ ఆనంద్ సత్యానంద్ సహా క్రికెట్ రంగంలో అద్భుతంగా రాణిస్తున్న రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు ఆ దేశంలో సాధించిన విజయాలే ఇందుకు సజీవ నిదర్శనమని పేర్కొన్నారు. అంతేకాకుండా, న్యూజిలాండ్‌లోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ నగరాల పేర్లు ఉండటం ఇరు దేశాల మధ్య ఉన్న విడదీయరాని సాంస్కృతిక అనుబంధానికి సముచిత సంకేతమన్నారు.

ఈ సందర్భంగా న్యూజిలాండ్ దేశంతో తనకు ఉన్న 30 ఏళ్ల నాటి పాత జ్ఞాపకాలను ప్రధాని మోదీ ప్రవాస భారతీయులతో పంచుకున్నారు. తాను క్రియాశీల రాజకీయాల్లోకి రాకముందే ఆ దేశాన్ని సందర్శించే అవకాశం వచ్చిందని, అప్పట్లో ఒక స్థానిక న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, గ్లౌజులను కానుకగా ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. ఆ మఫ్లర్‌ను తాను ఇప్పటికీ అత్యంత జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, దానితో పాటు న్యూజిలాండ్ ప్రజలు చూపిన అపారమైన ప్రేమను కూడా అంతే ఆప్యాయంగా గుండెల్లో దాచుకున్నానని భావోద్వేగంగా చెప్పారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక, వ్యాపార సంబంధాలను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఎన్‌ఆర్‌ఐల పాత్ర చాలా కీలకమని ప్రధాని స్పష్టం చేశారు. ఈ పర్యటనను విజయవంతం చేసినందుకు ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సహా ప్రభుత్వ ప్రతినిధులకు, లేబర్ పార్టీ నాయకులకు మోదీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారత్-న్యూజిలాండ్ బంధాన్ని బలోపేతం చేయడానికి అక్కడ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి మద్దతు ప్రకటించడం నిజంగా హర్షించదగ్గ విషయమని ప్రధాని మోదీ ప్రశంసించారు.

# మారణహోమం

**మొదటిపేజీ తరువాయి..** ఏడేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను, కన్నపిల్లలను సైతం వదలకుండా చంపడం అతని సైకో మనస్తత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ నరమేధం తర్వాత నిందితుడు తన తండ్రి అరుణ్ కుమార్‌కు ఫోన్ చేసి, తాను ఆరుగురిని చంపేశానని, ఇప్పుడు తాను కూడా ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. ఆందోళనకు గురైన తండ్రి వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. గత మే 16న బాలిక తల్లి ఇచ్చిన వేధింపుల ఫిర్యాదుపై పోక్సో కేసు నమోదు చేసి, మే 26న రాజ్‌కుమార్‌ను అరెస్ట్ చేయగా, జైలు నుంచి వచ్చిన వెంటనే ఈ దారుణానికి పాల్పడినట్లు తేలింది.

ఈ ఘోర ఉదంతంతో షాబాద్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత, ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని ఆరోపిస్తూ మృతుల బంధువులు, గ్రామస్థులు షాబాద్-కంది రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. నిందితుడిని తమకు అప్పగించాలంటూ పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో అక్కడికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యను ప్రజలు అడ్డుకుని నిలదీయడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కూడా బాధితులను పరామర్శించి, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిస్థితిని సమీక్షించేందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి షాబాద్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకారులకు నచ్చజెప్పారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గానూ షాబాద్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) రమేశ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న సైకో హంతకుడు రాజ్‌కుమార్ ఆచూకీ తెలిపిన వారికి పోలీసులు రూ. 2 లక్షల రివార్డును ప్రకటించారు. టోల్ ప్లాజా వివరాలు, సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.
- భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వేనే కీలకం.
- మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి.
- రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లింపు.
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీని వేగవంతం చేయాలి.
- భూ రీ-సర్వే,సాదాబైనామా దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11(జన సంఘర్షణ)

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ నగేష్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యలను పరిష్కరించినప్పటికీ, అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం (లేదా) రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం, ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని, అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు.పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు.ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్‌లోపు పూర్తి చేయాలని, రెండో విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి 2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. అదే విధంగా తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.అలాగే సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల ఏకరూప దుస్తులన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం సర్ గడువు పెంచాలి

- ప్రతీ ఓటరు తప్పనిసరిగా ఏన్యమరేషన్ ఫారం తప్పనిసరిగా నింపాలి.
- నిర్లక్ష్యం వద్దు - ప్రతి ఓటరు ఎన్యుమ రేషన్ ఫారం తప్పనిసరిగా నింపాలి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11: (జన సంఘర్షణ)

ఓటర్లకు గడువు పొడిగించాలి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరుతున్నాం. మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు హక్కు ప్రతి పౌరునికి అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు. దేశ భవిష్యత్తు ప్రజల ఓటు ద్వారానే నిర్ణయించబడుతుంది. అలాంటి ఓటు హక్కు విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వహించకూడదని మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్, 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు తన మరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా నింపి సంబంధిత బీఎల్‌ఓకు అందజేయాలని ఆయన కోరారు. ఫారం నింపకపోతే భవిష్యత్తులో ఓటరు జాబితాలో పేరు కొనసాగడంపై ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. ప్రస్తుతం బీఎల్‌ఓలు సేకరిస్తున్న వివరాలను ఎన్నికల సంఘం యాప్‌లో నమోదు చేసి పత్రాలను అప్‌లోడ్ చేయడానికి ఎక్కువ సమయం పడుతోందని, ఈ పరిస్థితుల్లో ప్రస్తుత గడువులోనే మొత్తం ప్రక్రియను




పూర్తి చేయడం కష్టసాధ్యమని తెలిపారు. అందువల్ల మెదక్ పట్టణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి అర్హులైన ఓటరికి అవకాశం కల్పించేలా ఎస్ఐఆర్ కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం మరికొంత కాలం పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే మెదక్ పట్టణంలోని ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని మామిళ్ల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఐదో వార్డ్ లోని 134 బూత్ అధికారి శైలజ ఆధ్వర్యంలో ఓటర్లకు ఎన్నిమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు మొత్తం 1143 మంది ఓటర్లు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11: (జన సంఘర్షణ)

పేరూరు గ్రామానికి చెందిన తిప్పపురం పోచమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి స్పందించారు. గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా శనివారం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోచమ్మ మృతిపట్ల పద్మా దేవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఆర్థిక సాయాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌండ్ల యాదగౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఏగొండ, మాజీ ఎంపీటీసీ యాదగిరి, పుట్టి భాగయ్య, వార్డు సభ్యుడు గడ్డమీద రాజు, అనిల్, రమణ, శేఖర్, సూప లచ్చయ్య బాధిత కుటుంబానికి అందజేశారు.



# ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో ముమ్మరంగా సాగుతున్న 'సార్' ఆన్‌లైన్ ప్రక్రియ

ఇల్లందు జూలై 11 (జన సంఘర్షణ)



స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సార్ ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రియ అత్యంత వేగంగా కొనసాగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు, వాటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన ప్రజలందరూ త్వరగా తమ దరఖాస్తులను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందిని అలర్ట్ చేశామని మున్సిపల్ అధికారులు వెల్లడించారు.

## పూర్తి చేయకుంటే ఓటు హక్కు కోల్పోతారు: తహశీల్దార్

బోధన్/జూలై 11/(జన సంఘర్షణ)

బోధన్ పట్టణంలోని రేషన్ దుకాణాల వద్ద సర్ ఎన్యూమరేషన్ హెల్ప్ డెస్కును ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ విట్టల్ తెలిపారు. సర్ ఎన్యూమరేషన్ ఫారాన్ని నింపడం తెలియని ఓటర్లు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను సంప్రదించాలన్నారు. అక్కడ ఉన్న అధికారుల సహాయంతో ఫారాలను పూర్తి చేసి దీూలకు అందజేయాలని సూచించారు. లేకుంటే ఓటు హక్కును కోల్పోతారని తెలిపారు. 45 శాతం సర్ పత్రాలు తిరిగి వచ్చాయన్నారు.



# బోధన్‌లో 100% ఓటర్ల ఎస్ఆర్ ప్రక్రియ పూర్తి!

- నిజామాబాద్ జిల్లా బోధన్ డిజన్ రాంపూర్, బండర్ పల్లి పోలింగ్ కేంద్రాల్లో 100% ఎస్ఆర్ ప్రక్రియను పూర్తి చేసిన బీఎల్‌ఓలను ఆర్డీవో విజయకుమారి సత్కరించారు.
- బోధన్‌లో 100% ఓటర్ల ఎస్ఆర్ ప్రక్రియ పూర్తి!....


బోధన్/జూలై 11/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా బోధన్ ఆర్డీవో కార్యాలయంలో 100% ఎస్ఆర్ ప్రక్రియను పూర్తి చేసిన బీ ఎల్‌ఓ లను అభినందించిన బోధన్ ఆర్డిఓ. డివిజన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ 9 రాంపూర్, 18 పోలీస్ స్టేషన్ బండర్ పల్లి లో ఎస్సార్ ప్రక్రియను 100% పూర్తి చేసిన బి ఎల్ ఓ లు అనసూయ, సునంద లను బోధన్ ఆర్డీవో విజయ కుమారి అభినందించి బహుమతులు అందజేశారు. ఇతర బిఎల్‌ఓ లకు తాను ఆదర్శంగా ఉంటానని సునంద, అనసూయలు పేర్కొన్నారు. 100% ఎస్సార్ ను పూర్తి చేయడం నిర్నిత గడువు ముయ్యకముందే తమ భుజస్కాంతాలపై వేసుకొని చేరడం అభినందనీయమని ఆర్డీవో విజయకుమార్ పేర్కొన్నారు. బిఎల్‌ఓ లకు ఆదర్శంగా నిలిచారని మిగతాబిఎల్వోలు ఇదే కోవాలో పనిచేయాలని ఆర్డీవో పేర్కొన్నారు.

## వాకిలి ఊడుస్తున్న మహిళపై దాడి..బంగారం దోపిడి

నిజామాబాద్ క్రైమ్,/జులై 11 :/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దొంగలు రెచ్చిపోయారు. ఓ మహిళపై విచక్షణ రహితంగా దాడి చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఈ ఘటన శనివారం నగరంలోని దుబ్బా ప్రాంతంలో చోటు చేసుకుంది. బాధిత మహిళ ప్రవీణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం తెల్లవారుజామున ఇంటి ముందు ఉన్న వాకిలిని నలుగురు ఊడుస్తుండగా, గుర్తుతెలియని దుండగులు కారులో వచ్చారు.ఇద్దరూ ఆమెపై దాడి చేసి, గొంతు నులిమి, పొట్టపై కాలు పెట్టి, చీపిరితో కొట్టి ఆమె మెడలో ఉన్న బంగారు మంగళసూత్రం, అలాగే చెవి కమ్మలను చోరీ చేశారు.బాధిత మహిళ అరవడంతో ఇంటికి గడియ పెట్టి, కారులో పరారయ్యారు. దుండగులు ముఖానికి నల్లని ముసుగులు, చేతులకు క్లౌజులు ధరించి దాడి చేసినట్లు బాధితురాలు తెలిపారు. వారి కారు కర్ణాటక పాసింగ్ గల నంబర్ ఉందని చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా, ఘటన స్థలానికి చేరుకున్న త్రీటౌన్ ఎస్ఐ హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న సిపి సాయి చైతన్య, ఏసిపి ప్రకాష్ యాదవ్, టౌన్ సీఐ శ్రీనివాస్ ఘటన స్థలాన్ని పరిశీలించారు.బాధిత మహిళతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.అనుమానాస్పద చర్యలు వ్యక్తులు కాలనీలో సంచరిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సంబంధిత పోలీస్ స్టేషనుకు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు. ఇలా జిల్లా పలు చోట్ల బంగారం అపహరించటానికి దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. చైన్ స్నాచింగులు కూడా పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు జాగ్రత్తగా ఉండాలని, ఏ మాత్రం నెమరపాటుతో ఉండకుండా ఎప్పటికప్పుడు కొత్త వ్యక్తులను పసిగట్టి పోలీసులకు వెంటనే సమాచారామందించాలని ప్రజలకు సూచిస్తున్నారు.

## శ్రీ చక్రేశ్వర శివాలయ నూతన ఛైర్మన్గా లక్ష్మణ్ పటేల్ ప్రమాణ స్వీకారం

బోధన్/జూలై 11/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ చక్రేశ్వర శివాలయ నూతన ఛైర్మన్గా లక్ష్మణ్ పటేల్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు ఆలయ ధర్మకర్తలుగా ఆరుగొండ శంకర్, సున్నం గంగాధర్, జక్కం వీరప్ప, ఈరపురం మౌనిక, పోశెట్టి ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆలయ అధికారులు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు, అధికారులు, పట్టణ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు నూతన ఛైర్మన్ లక్ష్మణ్ పటేల్కు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన ఛైర్మన్ లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానని తెలిపారు. ఆలయ అభివృద్ధిలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆయన కోరారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
ఆదివారం 12 జులై 2026

# దళిత బందు తీసుకోవడానికి ఫోర్జరీ డెత్ సర్టిఫికెట్

- విచారణ చేపట్టిన ఎస్సై శివకుమార్

కామారెడ్డి/జూలై 11/(జన సంఘర్షణ)

దళిత బంధు డబ్బులను బ్యాంకు నుంచి కాజేయడానికి, ఫోర్జరీ డెత్ సర్టిఫికెట్ చేసిన విషయం నిజాంసాగర్ మండలంలో కలకలం సృష్టించింది. బొమ్మగల మొగులయ్య 2015 లో 10 లక్షల రూపాయల దళిత బంధు మంజూర అయింది. అప్పటికే మొగులయ్య కనిపించకుండా పోయాడు. ఈ విషయంలో అప్పట్లోనే ఆయన భార్య చంద్రకళ తన భర్త కనిపించుకుంట పోయాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అదృశ్యం కేసు కింద కేసు నమోదు చేశారు.. ఇదే సాకుగా చూసుకొని మొదలయ్య భార్య చంద్రకళ, మరో వ్యక్తితో కలిసి తన భర్త చనిపోయినట్లు పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి డెత్ సర్టిఫికెట్ తీశారు. ఈ డెత్ సర్టిఫికెట్ పట్టుకొని బ్యాంక్ కి వెళ్ళగా ఫ్యామిలీ సంబంధించిన సర్టిఫికేట్ కావాలని బ్యాంక్ మేనేజర్ తెల్పగా అసలు రంగు బయటపడింది. పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి మొగులయ్య డెత్ సర్టిఫికెట్ తీశారు. ఈ విషయంలో పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో వారం రోజుల క్రితం నిజాంసాగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ గురువారం సాయంత్రం పంచాయతీ కార్యాలయముకు వెళ్లి రికార్డులను పరిశీలించారు. ఒకవేళ ఫోర్జరీ చేసినట్లు బయటపడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ శివకుమార్ హెచ్చరించారు.

**పైలెట్ కింద నిజాంసాగర్ ఎంపిక ...**

కామారెడ్డి జిల్లాలో దళిత బంధు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిజాంసాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది. మండలంలో నివసించే అన్ని దళిత కుటుంబాలకు 1,298 పది లక్ష రూపాయలు చొప్పున మొత్తం రూ. 1.298 కోట్ల ఎంఎల్ఏ లక్షలు లబ్ధిదారులకు మంజూరు చేశారు. ఇదే ఆసరాగా తీసుకొని కొంతమంది గతంలో గులాబీ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, దళారులు రంగ ప్రవేశం చేసి దళిత బందు నిధులను భారీ ఎత్తున పక్కతవా పట్టించారు. పెద్ద ఎత్తున కమిషన్లు తీసుకొని దళితులకు దక్కవలసిన దళిత బంధు నిధులను మింగేశారు. ప్రస్తుతం దళిత బంధు పథకం కింద తీసుకున్న పాడి గేదలు కానీ, ట్రాక్టర్లు, కార్లు, కిరణ షాపులు, టెంట్ హౌస్ లు నామ్ కె వస చూపెట్టి దళిత బంధు నిధులు పక్కకు మళ్లించినట్లు గతంలో



ఆరోపణలు వచ్చాయి. దీంట్లో భాగంగా మొగలయ్యకు వచ్చిన దళిత బందును బ్యాంకులో ఉన్న డబ్బులను మింగేయడానికి అతని భార్య తో పాటు మరొకరు కలిసి ఫోర్జరీ డెత్ సర్టిఫికెట్ సృష్టించారు. చివరికి పోలీసులకు చిక్కారు. ఈ విషయంలో పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంకా దళిత బందులో ఎక్కడెక్కడ అక్రమాలు జరిగాయి వాటిని కూడా వెలుగులోకి తీసుకోవడానికి పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగింది.

# రామాయంపేట మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మానెగళ్ళ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో పంపిణీ.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 11: (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పలువురికి చెక్కులు అందజేయడం జరిగింది. రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మానెగళ్ళ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో అక్కన్నపేట, ప్రగతి ధర్మారం,సుతార్ పల్లి, ఆర్ వెంకటాపూర్ ఆర్ వెంకటాపూర్, గ్రామాలలో సుమారు 15 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి తెలిపారు. అన్ని గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడితోపాటు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మానెగండ్ల రామకృష్ణ తోపాటు వెంకు గారి శ్రీధర్ రెడ్డిలను



ఘనంగా సన్మానించారు. అన్ని గ్రామాలలో గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు సన్మానించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో సహాయపడుతుందని వారు పేర్కొన్నారు. అక్కన్నపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమార్ సాగర్, ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ప్రగతి ధర్మారం గ్రామపంచాయతీ వద్ద, మా గ్రామానికి నూతనంగా వచ్చిన రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డిని, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం తో పాటు గ్రామ కార్యకర్తలు కలిసి శాలువాతో పార్టీ కండువాతో ఘనంగా సన్మానించారు. వీరితో వచ్చిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మనగల రామకృష్ణయ్య, శ్రీధర్ రెడ్డి ఇలాలను కండువాళ్ళతో సన్మానించడం జరిగింది. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఐదు మందికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి మహేందర్ గౌడ్,ప్రగతి ధర్మారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాసాయి పేటమల్లేశం, గ్రామ సర్పంచ్ బండారి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ లలితా రమేష్, చేతుల మీదుగా చెక్కుల పంపిణీ జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉడుత రాజేశం, మస్కుల సిద్ధరాంరెడ్డి (మాజీ ఎంపిటిసి), షాదుల్లా, వడ్ల శ్రీశైలం,చాకలి చిన్న నారాయణ, కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్స్ పెట్టేరి నాగరాజు, దొమ్మాట రవీందర్, వార్డ్ మెంబర్లు బండారి మహేందర్ గౌడ్, కట్ట మల్లేశం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# షాబాద్ బాధితులను పరామర్శించనివ్వకుండా అడ్డుకోవడం దారుణం

- హోంశాఖ వైఫల్యమే షాబాద్ ఘటనకు కారణం.
- ప్రతిపక్షాలను అడ్డుకోవడం కాదు.. నేరాలను అరికట్టాలి.
- బాధితులను పరామర్శించే హక్కు కూడా లేదా?
- షాబాద్ ఘటనపై ప్రభుత్వం కళ్లు తెరవాలి.
- కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలి.. ప్రతిపక్షాలపై కాదు
- షాబాద్ బాధితులకు న్యాయం చేయాలి.. నిందితులకు కఠిన శిక్షలు విధించాలి.
- పెరుగుతున్న నేరాలపై సీఎం సమీక్ష ఎందుకు చేయడం లేదు?
- నిరంకుశ పాలనకు షాబాద్ ఘటన నిదర్శనం.
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11: (జన సంఘర్షణ)

రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన దారుణ ఘటనలో బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి విమర్శించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ.. షాబాద్ ఘటన రాష్ట్ర ప్రభుత్వంతో పాటు హోంశాఖ



వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్రంలో నేరాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం సమీక్షలు నిర్వహించడం లేదని, పోలీసులకు తగిన శిక్షణ కల్పించడంలో విఫలమైందని అన్నారు. షాబాద్ ఘటనలో నిందితుడు గతంలో పోక్సో కేసులో ఉన్నప్పటికీ స్టేషన్ బెయిల్ ఇవ్వడం, బాధిత కుటుంబ సభ్యులు ముందుగానే ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం హోంశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వద్దే హోంశాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలపై ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పేందుకే వెళ్తుండగా తమను అడ్డుకుని



పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. బాధితులను పరామర్శించే హక్కు కూడా ప్రతిపక్షాలకు లేదా అని ప్రశ్నించారు. ఇది నిరంకుశ పాలనకు నిదర్శనమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలపై స్పందించడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి హోంశాఖను సమర్థుడైన మంత్రికి అప్పగించాలని లేదా ప్రత్యేకంగా హోంమంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం కాకుండా నేరాలను అరికట్టడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుని షాబాద్ బాధితులకు న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాధితులను పరామర్శించేందుకు వెళ్తుండగా బీఆర్ఎస్ నేతల అరెస్ట్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11(జన సంఘర్షణ)

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన ఆరుగురి హత్య ఘటనలో బాధిత కుటుంబాలనుపరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను శనివారం పోలీసులు చేవెళ్ల వద్ద అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి తదితరులను చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోక్సో కేసు నమోదు చేశారనే కక్షతో దైవాలగూడలో ఆరుగురిని హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతలు బయలుదేరారు. అయితే చేవెళ్ల వద్ద పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు.దీనిపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని, బాధితులను ఓదార్చే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించడం లేదని విమర్శించారు.



# సెలవు దినంలో కూడా మొరం అక్రమ త్రవ్వకాలు

- తాము ఎవరికి అనుమతి ఇవ్వలేదు
- తహసిల్దార్ సువర్ణ




కామారెడ్డి బ్యూరో /జూలై 11/(జన సంఘర్షణ)

ఇప్పటికే బాన్సువాడ నియోజకవర్గంలో అధికార పార్టీ అండదండలతో విచ్చలవిడిగా ఒకవైపు కొండలు, గుట్టలు మొరం కోసం త్రవ్వకాలు సాగుతున్నాయి. విషయంలో కొంతమంది రెవెన్యూ అధికారులకు పెద్ద ఎత్తున మాములు ముట్టుతున్నాయి. కొంతమంది రెవెన్యూ అధికారులు డబ్బులతో పాటు మద్యం బాటిల్ కూడా తీసుకుంటూ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా డీడీలు కట్టకుండానే మొరం త్రవ్వకాలు కు అనుమతులు ఇస్తున్నారు. సెలవు దినాల్లో ఎక్కడ కూడా మొరం త్రవ్వకాలు, ఇసుక త్రవ్వకలు జరుప వద్దు అని నిబంధనలను ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ కొండలని మాయం చేస్తున్నారు మాఫియా. శనివారం కామారెడ్డి జిల్లా నర్సులాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో రెండు జెసిబి లు పెట్టి, టిప్పర్లతో మొరం త్రవ్వకాలు చేపడుతున్నారు. తప్పనిసరిగా సెలవు దినాల్లో ఇలాంటి పనులు చేయకూడదని ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి మైలారం శివారులో ఇష్ట రాజ్యంగా మొరం త్రవ్వకాలు సాగుతున్నాయి. ఈ విషయంపై నస్రుల్లాబాద్ తహసిల్దార్ సువర్ణ దృష్టికి మన దినపత్రిక ప్రతినిధి తీసుకువెళ్లగా తాము ఎవరికి అనుమతి ఇవ్వలేదని, ఒకవేళ అక్రమంగా మొరం తవ్వకాలు జరిపితే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ వెల్లడించారు. అక్రమంగా అనుమతులు లేకుండా తవ్వుతున్న మొరం దందా నిలిపివేస్తామని తాసిల్దార్ సువర్ణ వెల్లడించారు.

# సర్పంచ్ భర్తతో అక్రమ సంబంధం..

- తట్టుకోలేక భర్త బలవన్మరణం



బోధన్/జూలై 11/(జన సంఘర్షణ)

బోధన్ నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అంబం గ్రామంలో మహిపాల్ మృతి కేసును పోలీసులు ఛేదించారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అంబం గ్రామంలో ఇటీవల అనుమాదాస్పద స్థితిలో మృతి చెందిన మహిపాల్ కేసును పోలీసులు చేదించారు. భార్య సరూప అదే గ్రామానికి చెందిన సుమంత్ తో గత కొంతకాలం నుండి వివాహేతర సంబంధం నేర్పుతున్నట్లు మైపాల్ కు తెలియడంతో మనస్థాపాణి గురైన మహిపాల్ మదనపడ్డాడు. భార్య మరో వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తుండడం కల్లారా చూసిన మైపాల్ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడినట్లు బోధన్ రూరల్ సీఐ విజయ్ కుమార్ పేర్కొన్నారు. మైపాల్ది హత్య కాదని ఆత్మహత్య నేనని అందుకు కారణమైన భార్య తో పాటు గ్రామ సర్పంచ్ అయినటువంటి సుమంత్ ను విచారించగా వాస్తవాలు వెల్లడు కావడంతో మైపాల్ ఆత్మహత్యపు భార్య, సుమంత్ కారకులని మిషన్ లో వెల్లడైందని వివరించారు. సుమంత్ తో పాటు మృతిని భార్యను రిమాండ్ కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

# నిజామాబాద్ నగరంలో చైన్ స్నాచింగ్

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య

నిజామాబాద్ బ్యూరో.,/జూలై 11/(జన సంఘర్షణ)



నిజామాబాద్ నగరంలో చైన్ స్నాచింగ్ కలకలం రేపింది. మూడో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుబ్బ ప్రాంతంలో శనివారం తెల్లవారు జామున గుర్తుతెలియని వ్యక్తులు ఓ మహిళ మెడలో నుంచి మంగళసూత్రాన్ని, కమ్మలు అపహరించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితురాలితో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం దర్యాప్తు అధికారులకు పలు కీలక సూచనలు చేస్తూ, ఘటన జరిగిన పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను వెంటనే పరిశీలించాలని, నిందితులను గుర్తించి అరెస్టు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని, నేరస్తుల కదలికలను సాంకేతిక ఆధారాలతో విశ్లేషించాలని కమిషనర్ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సీపీ విజ్ఞప్తి చేశారు. అదనపు డీసీపీ (అడ్మిన్ ) శుభం ప్రకాష్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్, టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, టౌన్ 3 ఎస్సై హరిబాబు పాల్గొన్నారు.

# శ్రీ రైతుబజార్ ఎల్లమ్మ ఆలయంలో పుట్ట ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11: (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 3వ వార్డులోని శ్రీ రైతుబజార్ ఎల్లమ్మ ఆలయంలో పుట్ట ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు చేతుల మీదుగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ గూగులోత్ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్, శివ, స్వామి, కాలనీ పెద్దలు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జూలై 15న ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేయాలి

- సిపిఎం మహాధర్నాను విజయవంతం చేయండి
- రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని సిపిఎం మహాధర్నా

మంచిర్యాల జిల్లా, మంచిర్యాల పట్టణం, జులై 11(జనసంఘర్షణ):
మంచిర్యాల జిల్లా కేంద్రంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బోడెంకి చందు సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినా నేటికీ రోజు రోజుకు పెరుగు తున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువత ఆశలతో రాజకీయాలు చేస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీతో 2014లో మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు గడిచినప్పటికీ హామీ నెరవేర్చలేదు. ఉద్యోగాల కోసం ప్రశ్నించే యువతకు సమాధానం చెప్పాల్సిన పాలకులు "పకోడీలు, బజ్జీలు చేయడం కూడా ఉద్యోగాలే అనడం అత్యంత బాధాకరమైన వైఖరి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు లక్షల్లో కొలువులు ఖాళీగా ఉన్నాయి, అవి వెంటనే భర్తీ చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, వేలాది మంది యువత త్యాగాలు, నిరుద్యోగ ఆత్మబలిదానంలో ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పడింది. ఏర్పడిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, వచ్చిన నోటిఫికేషన్లో పేపర్ లీకేజీలు, పరీక్ష వాయిదాలు, కోర్టు వివాదాలతో నిరుద్యోగులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం అయింది. కాంగ్రెస్ అధికారంలో రావడానికి నిరుద్యోగ సమస్య ప్రధాన మైంది. యూత్ డిక్లరేషన్ ప్రకటించి నిరుద్యోగుల బ్రతుకులు మారుతున్నాయని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం రెండు లక్షలు ఉద్యోగాలు భర్తీ చేస్తానన్నా హామీ ఇచ్చి ఈ రెండున్నర సంవత్సరాల్లో కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షలు ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాలి. రాజీవ్ యువ వికాస్



పథకాన్ని వెంటనే అమలు చేయాలి. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్లాక్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి డిమాండ్ చేస్తే జూలై 15 హైదరాబాదులో నిందిరాపార్క్ మహా ధర్నా సిపిఎం నిర్వహిస్తున్నది. ఈ మహా ధర్నాకు యువకులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గోమాస ప్రకాష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కే.ప్రేమ్ కుమార్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అరిగల మహేష్, యువజన సంఘం జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ మండలంలోని కస్తూర్బా పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు నూతన యూనిఫామ్ అందజేత

జుక్కల్/జూలై 11/(జన సంఘర్షణ)
ఈరోజు జుక్కల్ మండలంలోని కస్తూర్బా పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు నూతన యూనిఫామ్ అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా జుక్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ దేశాయ్, బస్వాపూర్ సర్పంచ్ వాగ్మా రే రమణ సురేష్ గోండా, జుక్కల్ సర్పంచ్ సాయ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ , పిఎసిఎస్ చైర్మన్ శివానంద్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్, గంగు నాయక్, రాములు సెట్, గుల్ల సర్పంచ్ దేశాయ్, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, ఇతర నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్లో విజయ్ సభ లైవ్ స్ట్రీమింగ్.. హెచ్ఎం సస్పెండ్

తమిళనాడు /జూలై 11/(జన సంఘర్షణ)
కరూర్లో తొక్కిసలాట మృతుల కుటుంబాల్లోని వారికి జవీ విజయ్ నిన్న నియామక పత్రాలు అందించడం తెలిసిందే. ఈ కార్యక్రమం లైవ్ స్ట్రీమింగ్ను కృష్ణరాయపురం ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులకు చూపించారు. అయితే ఇలా చూపించడం రూల్స్కు విరుద్ధమంటూ ఆ స్కూల్ హెచ్ఎంను విద్యాశాఖ సస్పెండ్ చేసింది. 'స్కూళ్లలో రాజకీయాలు నిషేధం. అందుకే హెచ్ఎంను సస్పెండ్ చేశాం. ఇలాంటిదే మరో ఘటనపైనా విచారిస్తున్నాం' అని మంత్రి రాజ్మోహన్ తెలిపారు.



## అక్కన్నపేటలో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కుమార్ సాగర్ పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11 (జన సంఘర్షణ)
మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో శనివారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మానెగల రామకృష్ణయ్య, అక్కన్నపేట గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కుమార్ సాగర్ ఆధ్వర్యంలో చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుమార్ సాగర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎంతో సహాయం అందజేస్తుందని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వం ముందుండి ఆర్థికంగా లేని వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే శనివారం అక్కన్నపేట గ్రామంలో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకు గారి శ్రీధర్ రెడ్డి, మద్దూరి ప్రవీణ్, భాను, ప్రసాద్, అరవింద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## కోటగిరి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్

కోటగిరి/జూలై 11/(జన సంఘర్షణ)
కోటగిరి మండలం కేంద్రంలోకాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అవలం బిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ, ప్రాజెక్టుపై జరుగుతున్న దుష్ప్రచారాలను ఖండించడం జరిగింది. తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, కాళేశ్వరం ప్రాజెక్టును సమర్థవంతంగా వినియోగించి తక్షణమే సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో యలమంచిలి శ్రీనివాసరావు, నార్ల రత్నకుమార్, మొరే కిషన్, తెల్ల రవి, సూడెం నవీన్, గంగా ప్రసాద్ గౌడ్, దాస్, గంగప్ప, ఆనంద్ సెరుపులే అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## డ్యూటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామాయంపేట సిఐ డ్రైవర్ యాదగిరి కానిస్టేబుల్కు ఉత్తమ పోలీస్ రివార్డ్

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11: (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా పోలీస్ డ్యూటీ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ డ్రైవర్ అయిన టువంటి యాదగిరి కానిస్టే బుల్ను తూప్రాన్ డిఎస్పి అతని సేవలను గుర్తించి అతనికి శనివారం ఉత్తమ పోలీస్ ఆఫీసర్గా రివార్డ్ అందజేయడం జరిగినది.


## విద్యార్థుల భద్రతే లక్ష్యం.. 'పోలీస్ అక్క'తో అవగాహన

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11 (జన సంఘర్షణ)
మెదక్ జిల్లా పోలీసు శాఖ చేపట్టిన 'పోలీస్ అక్క' కార్యక్రమంలో భాగంగా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్కు చెందిన మహిళా పోలీసు కానిస్టేబుల్ తస్లీమా స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, సైబర్ నేరాల నుంచి రక్షణ, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించడం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. అలాగే పాఠశాల, ఇల్లు లేదా ఇతర ప్రదేశాల్లో ఎలాంటి వేధింపులు, బెదిరింపులు లేదా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు విద్యార్థుల భద్రతకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, సహాయం అవసరమైన ప్రతి సందర్భంలో నిర్భయంగా 'పోలీస్ అక్క' లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.



## సిఎంఆర్ చెక్కుల పంపిణీ..

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11(జన సంఘర్షణ)
ప్రజానేత ప్రజా బాంధవులుమెదక్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులు ఎమ్మెల్యే రోహిత్ రావు ఆదేశాల మేరకు సీఎంఆర్ ఎఫ్ చెక్కుల మంజూరు చేసిన 32 చెక్కులను మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ గడపగడపకు వెళ్లి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా నాయకుడు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మంజూరు చేయించిన చెక్కులను 98. 00500( 98 లక్షల 500 రూపాయలు ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెదక్ మాజీశాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పేద వర్గాలు ప్రైవేట్ దవాఖానాలలో చికిత్సచేయించుకుని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చేయూతగా చెక్కులను మంజూరు చేయించి నేరుగా లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి చెక్కులను అందిస్తున్నందుకు లబ్ధిదారులు హర్షం ప్రకటిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్.దొంతి నరేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మందుగుల గంగాధర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బొజ్జ పవన్, కానుగు భూపతి రాజు, మేడి మధుసూదన్ రావు, చింతల నరసింహులు, వస్త్ర గల్లా బాలరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్. ఓమర్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు యూనివర్సిటీ విద్యార్థులు సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ పదో రోజు వినూత్నంగా నిరసన

- 10వ రోజు ఉద్యమం ఉధృతం.

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూలై 11, (జన సంఘర్షణ):
ప్రైవేటు వ్యక్తుల బారి నుంచి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి క్యాంపస్ ను కాపాడుకునేందుకు విద్యార్థులు ప్రారంభించిన నిరసన పది రోజులు దాటిన ఉధృతి తగ్గలేదు. శనివారం రోజు సెలవు రోజు అయినప్పటికీ జర్నలిజం విభాగం విద్యార్థులు, భాషా శాస్త్ర, జ్యోతిష్యం విభాగం, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అధిక సంఖ్యలో దీక్షలో కూర్చున్నారు. సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ నినాదాలు హోరెత్తించారు. తెలుగు యూనివర్సిటీ జోలికి వస్తే ఖబర్దార్ హెచ్చరించారు. విద్యార్థులు గల మెత్తితే.. కబ్జాదారులే పారిపోరా అంటూ జర్నలిజం విద్యార్థులు పాటలు పాడుతూ, వార్తలు చదువుతూ, కవితల రూపంలోనూ తమ నిరసన తెలిపారు. స్టూడియో రూపంలో ఓ సెట్ ను అక్కడే వేసి ఆకట్టుకున్నారు. శనివారం రోజు ముఖ్యంశాలు అంటూ తెలుగు యూనివర్సిటీలో జరుగుతున్న ఉద్యమాలను తెలియజేశారు. సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకురాలు, తెలుగు వర్సిటీతో రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉన్న డాక్టర్ షేక్ హసీనా మాట్లాడుతూ.. తమ యూనివర్సిటీ కాపాడుకోవడానికి విద్యార్థులు చేస్తున్న ఈ ఉద్యమానికి అందరూ మద్దతు పలకాలి అన్నారు. తెలుగు యూనివర్సిటీ సకల కళలకు, వినూత్న కోర్సులకు నిలయమని చెప్పారు. ఇటువంటి యూనివర్సిటీకి బాచుపల్లి, నాంపల్లి క్యాంపస్ లే కాదు.. ఇంకో క్యాంపస్ ఏర్పాటు చేసినా తక్కువే అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఆవేదనను




ఆందోళనను అర్థం చేసుకొని సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. సరస్వతీ దేవాలయాన్ని, ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం సరికాదన్నారు. ఇదే యూనివర్సిటీలో విద్యార్థులకు పాఠాలు నేర్పిన జయదీర్ తిరుమలరావు కూడా విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరారు. ఆద్య కళ అంటే తమకు గౌరవమేనని, దానికి మేం వ్యతిరేకం కాదు కానీ, దయచేసి యూనివర్సిటీ జోలికి రావద్దని విన్నవించారు. తెలుగు యూనివర్సిటీ పరిరక్షణ సమితి భార్యలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిజం, భాష శాస్త్ర, జ్యోతిష్య విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పీహెచ్డీ స్కాలర్లు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులకు తక్షణమే పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

- పివైయల్ డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, జులై 11(జనసంఘర్షణ):



దుమ్ముగూడెం మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుకుంటున్న ఆదివాసి విద్యార్థులకు జిల్లా అధికారులు పి ఓ, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ సౌకర్యం కల్పించాలని ఎక్కువ సంఖ్యలో విద్యనభ్యసిస్తున్నా. వీరు మండల కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరం నుండి ప్రయాణం కొనసాగిస్తూ విద్యకి వస్తున్నారు. వీరికి బాలురు బాలికలకు వేరువేరుగా పోస్ట్మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రగతి శీల యువజన సంఘం, పివైఎల్,జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 200 మంది విద్యార్థినీ విద్యార్థులు పైగా విద్యను అభ్యసిస్తున్నారు. వీరు మండల కేంద్రంకు రెండు కిలోమీటర్లు లోనికి ఉన్న కాలేజీకి రావాలి అంటే, 20, 30 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయవలసి వస్తుంది. 30 సంవత్సరముల నుండి ఈ ప్రభుత్వ కాలేజీలో జూనియర్ కాలేజీలో చదువుకొని ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని, అట్లాంటి చరిత్ర కలిగిన జూనియర్ కాలేజ్ కి హాస్టల్ సౌకర్యం లేకపోవడం అనేది ఇది చాలా దుర్మార్గమైన పరిస్థితిని ఆయన అన్నారు. వర్షాకాలం వస్తే గోదావరి వరదలు వాగులు వంకలు పొంగిపోయి కాలేజీలకు రాలేని పరిస్థితి ఉన్నది. కావున దుమ్ముగూడెం కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లు ఏర్పాటు చేస్తే అందులో ఉండే చదువుకోవడానికి వీలుగా ఉంటుందని తెలియజేస్తున్నాం. గిరిజన విద్యార్థుల కోసం ఉపయోగపడే ఐటిడిఏ ఈ విషయంపై ఆలోచన చేసి తక్షణమే వారికి పోస్ట్మెట్రిక్ హాస్టల్ లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఐటిడిఏ పి ఓ ,పోస్ట్ మెట్రిక్ హాస్టల్ పై దృష్టి సారించాలని రాబోయే తరానికి కాబోయే భావి భారత పౌరులైన ఆదివాసి విద్యార్థులను విద్య వైపు ప్రోత్సహించే విధంగా ఆలోచన చేయాలని ఆయన కోరారు తక్షణమే ఈ సమస్యపై పిఓ ఆలోచన చేసి హాస్టల్లో ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు కారం రాజు, నర్సింగరావు, జోగారావు, ప్రసాద్, రాము, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలు మొత్తుకున్నా పట్టించుకోని అధికారులు..

◆ కాలువలోకి దూసుకెళ్లిన బియ్యం లారీ....

పోతంగల్: జులై 11/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రం లో అధికారుల నిర్లక్ష్యం, పట్టింపులేనితనం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. ప్రమాదాలు పొంచి ఉన్నాయని పత్రికలు ముందే హెచ్చరించినా సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో.. ఓ లారీ కాలువలో పడిన ఘటన చోటుచేసుకుంది. రక్షణ కలవట్ లేని కారణంగా బియ్యం లోడుతో వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి పోతంగల్ మండల కేంద్రం లోని చెక్ పోస్ట్ వద్ద ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రం నుంచి బీర్కూర్, బోధన్ వెళ్లే చౌరస్తా ప్రధాన రహదారి మూలమలుపు వద్ద ఉన్న కాలువ వంతెనకు చాలా కాలంగా పారాపెట్ వాల్ (రక్షణ కల్వర్టు) లేదు. నిత్యం ఆటోలు, బైకులు, కార్లు, బస్సులు, భారీ లారీలు తిరిగే ఈ ప్రధాన రహదారిలో.. కాలువకు రక్షణ కల్వర్టు లేకపోవడం వల్ల వాహనదారులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఇదే విషయమై గతంలో పత్రికల్లో "అదమరిస్తే ప్రమాదమే: రక్షణ గోడ లేని కాలువ వంతెన" అని అధికారులను హెచ్చరిస్తూ వార్తలు కూడా వచ్చాయి.





**అధికారుల నిర్లక్ష్యమే కారణం....**

వార్తలు ఎన్ని వచ్చినా కూడా ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ శాఖ అధికారులు కనీసం స్పందించలేదు. ప్రమాద సూచిక బోర్డులు గానీ, రక్షణ కల్వర్టు నిర్మాణానికి గానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మూలమలుపు కావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు సరిగ్గా కనిపించకపోవడం, వంతెనకు ఇరువైపులా కల్వర్టు లేకపోవడంతో.. బియ్యం లోడుతో వెళ్తున్న లారీ నేరుగా కాలువలోకి దూసుకెళ్లింది..అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, ఒకవేళ కాలువకు రక్షణ కల్వర్టు ఉండి ఉంటే ప్రమాదం తప్పేదని స్థానికులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**స్థానికుల డిమాండ్..**

గతంలో చిన్నపాటి ప్రమాదాలు జరిగినా పట్టించుకోని అధికారులు, పెద్ద ప్రాణనష్టం జరిగే వరకు నిద్రలేవరా అని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి వెంటనే కాలువ వంతెనకు ఇరువైపులా రక్షణ కల్వర్టు నిర్మించాలని, మూలమలుపు వద్ద రేడియం రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# జాతీయవాదమే భారత జాతికి శ్రీరామరక్ష..

◆ హైకోర్టు న్యాయవాది మంగులాల్

నిజామాబాద్/జూలై 11/(జన సంఘర్షణ)

భారతీయ సమాజంలో జాతీయవాద భావజాలాన్ని పెంపొందించడమే లక్ష్యంగా న్యాయవాద పరిషత్ అవిరళంగా కృషి చేస్తోందని హైకోర్టు న్యాయవాది, న్యాయవాద పరిషత్ రాష్ట్ర కోశాధికారి మంగులాల్ పేర్కొన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో చట్టాల ప్రక్షాళన జరిగిందని తెలిపారు. వలసపాలన నాటి ఇండియన్ పీనల్ కోడ్ (, ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో భారతీయ మూలాలున్న కొత్త చట్టాలను తీసుకురావడం అభినందనీయమన్నారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియం అనే ఈ మూడు చట్టాలు దేశ గొప్పతనాన్ని, న్యాయ వ్యవస్థలోని స్వయంప్రతిపత్తిని ప్రపంచానికి చాటిచెబుతున్నాయి. ప్రతి రంగంలోనూ భారతీయతను ప్రతిబింబించేలా చేయడం పరిషత్ ప్రధాన ఉద్దేశ్యం" ఆయన వివరించారు. జిల్లా న్యాయవాద పరిషత్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు న్యాయవాదుల సంక్షేమం కోసం, సామాజిక బాధ్యతతో పరిషత్ పనిచేస్తుందని తెలిపారు. న్యాయవాదులకు నిరంతరం న్యాయ విజ్ఞానాన్ని అందించడంలో తమ సంస్థ ముందుంటుందని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి కృష్ణానంద్, జిల్లా కార్యదర్శి డి. నరేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేధార్, సాయిరెడ్డి, గంగా ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, మాణిక్ రాజు, విగ్నేష్, బిట్ల రవి, మద్దేపల్లి శంకర్, ఉదయ కృష్ణ, పిల్లి శ్రీకాంత్, శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 108 పైలట్లకు రిఫ్రెషర్ శిక్షణ పూర్తి

◆ అత్యవసర సేవల్లో నైపుణ్యాలే ప్రాణరక్షణకు బలం
◆ నిజామాబాద్‌లో 108 అంబులెన్స్ జుమీలు, పైలట్లకు రిఫ్రెషర్ శిక్షణ పూర్తి

పోతంగల్/జూలై 11/(జన సంఘర్షణ)

పోతంగల్ ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 108 అంబులెన్స్ సేవల్లో విధులు నిర్వహిస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు (జుమీం), పైలట్లకు నిజామాబాద్లో రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణలో నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో స్పందన సమయం మెరుగుదల, నాణ్యమైన ప్రీహాస్పిటల్ చికిత్స, రోగుల భద్రత, ఉత్తమ కేసు డాక్యుమెంటేషన్, హాట్స్పాట్ విశ్లేషణ, జుమీ డినయల్స్ తగ్గింపు, దూరం నియంత్రణ, అంబులెన్స్ నిర్వ హణ, సురక్షిత డ్రైవింగ్, సేవా ప్రమాణాల పెంపు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అంతేకాకుండా. పనితీరులో లోపాలు ఉన్న సిబ్బందితో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, వాటి మూల కారణాలను వివరించి, అవసరమైన సరిదిద్దే చర్యలు, పనితీరు మెరుగుదల కోసం అనుసరించాల్సిన విధానాలపై సూచనలు అందించారు. ఈ సందర్భం గా ప్రోగ్రామ్ మేనేజర్ ఎన్. జనార్ధన్ మాట్లాడుతూ. "108 అంబులెన్స్ సేవల్లో ప్రతి నిమిషం విలువైనది. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి చేరుకొని నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. అలాంటి సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఇటువంటి రిఫ్రెషర్ శిక్షణలు ఎంతో ఉపయోగపడతా యి" అన్నారు. అలాగే, "ప్రతి జుమీ, పైలట్ సేవాభావంతో, క్రమశిక్షణతో, వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వర్తించి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలి" అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, శిక్షకులు, జుమీలు, పైలట్లు పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న కోటగిరి పోలీసులు

కోటగిరి/జూలై 11 /(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల్ కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రత్యక్ష ఆదేశాల మేరకు, జూన్ 9, 2026 రాత్రి హెడ్ కానిస్టేబుల్ బి. ధర్మేందర్ (ఎజ-1521), పోలీస్ కానిస్టేబుళ్లు ూజ-2290 ఇలియాస్ ూజ-2379 శ్రీనివాస్‌లతో కలిసి రాత్రి వేళ గస్తీ (నైట్ పెట్రోలింగ్) విధుల్లో ఉన్నారు. జూన్ 10, 2026 న ఉదయం దాదాపు 06:00 గంటల సమయంలో, గస్తీ బృందం పోతంగల్ చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఇసుకతో లోడ్ చేయబడిన ఒక జాన్ డీర్ ట్రాక్టర్ (నెంబర్: TG16-7251), దాని ట్రాక్టర్ ట్రాలీ (నెంబర్: TG16-7060) చెక్‌పోస్ట్ వైపు రావడం గమనించారు. ఆ వాహనాన్ని ఆపి పోలీసులు తనిఖీ చేశారు. వాహనాన్ని ఆపిన అనంతరం, ఇసుక రవాణాకు సంబంధించిన రవాణా అనుమతి పత్రాలను (ట్రాన్సిట్ పర్మిట్లు) చూపించాలని పోలీసు బృందం కోరగా, డ్రైవర్ ఎటువంటి చట్టపరమైన పత్రాలను లేదా అనుమతులను చూపించలేకపోయాడు. తదుపరి విచారణలో, డ్రైవర్ తన పేరు మేత్రి శంకర్, పోతంగల్ గ్రామ నివాసిగా పేర్కొన్నాడు. పోతంగల్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని మేత్రి భూమయ్య ఆదేశాల మేరకు తాము పోతంగల్ గ్రామ సమీపంలోని మంజీర నది పడకల నుండి ఇసుకను అక్రమంగా తవ్వి లోడ్ చేసినట్లు అతడు ఒప్పుకున్నాడు. ఈ అక్రమ ఇసుకను బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరలకు అమ్మి అక్రమ లాభం పొందేందుకు రవాణా చేస్తున్నట్లు డ్రైవర్ అంగీకరించాడు. దీంతో కోటగిరి పోలీసులు జాన్ డీర్ ట్రాక్టర్, ట్రాలీ మరియు అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుకను సీజ్ చేశారు. డ్రైవర్ (మేత్రి శంకర్) మరియు యజమాని (మేత్రి భూమయ్య) ఇద్దరిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ విషయమై తదుపరి విచారణ కొనసాగుతోంది. సహజ వనరులను అక్రమంగా తవ్వడం, నిల్వ చేయడం లేదా రవాణా చేయడానికి పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరించింది.

## కార్యకర్తల నాయకుల మధ్య కాంగ్రెస్ పార్టీ రథసారథి ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 11 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి జిల్లా అధ్యక్షుడు శివన్న ఆంజనేయులు గౌడ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందు గుల గంగాధర్, పాపన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపేట నరేంద్ర గౌడ్, హవేలీ ఘన పూర్ మండల పార్టీ అధ్యక్షుడు గుండారం కిరణ్ గౌడ్,మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. మార్గం నాగరాజు, చిన్నశంకరంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హలవత్ మోహన్ నాయక్, మెదక్ మండల సీనియర్ నాయకులు రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురాం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఖాలి ముద్దీన్, ముశెట్టి కిష్టయ్య, ప్రవీణ్ గౌడ్, షేక్ అక్బర్ మొయుద్దీన్, మహేష్, మెదక్ మండల సర్పంచ్ ఫోరంల అధ్యక్షుడు యాదగిరి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నగరంలో ముమ్మరంగా కార్డెన్ సెర్చ్!

నిజామాబాద్/జూలై 12/(జన సంఘర్షణ)



నగరంలో శాంతిభద్రతలను పటిష్టం చేసేందుకు, అసాంఘిక శక్తుల కదలికలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ముమ్మరంగా 'కార్డెన్ సెర్చ్' నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు 5వ టౌన్ పరిధిలో ఏసీపీ ప్రకాష్ పర్యవేక్షణలో నిర్వహించారు. నాగారంలోని 50, 80 క్వార్టర్స్ ప్రాంతాల్లోని ప్రతి సందును పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని వాహనాలను పోలీసులు గుర్తించి, 55 ద్విచక్ర వాహనాలు, 13 ఆటోలు, 1 టాటా ఏస్ వాహనంను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "ప్రజల భద్రతే మా బాధ్యత. నేర రహిత సమాజం కోసం చేపట్టిన ఈ కార్డెన్ సెర్చ్ కు ప్రజలు సహకరించాలి. కాలనీల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. వాహనదారులు నిబంధనలను పాటించి, అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు.

## డయల్ - 100కు తక్షణ స్పందన

◆ మహిళ ప్రాణాలు కాపాడిన పిట్లం పోలీసులు

పిట్లం,/జూలై 11/(జన సంఘర్షణ)



డయల్ 100కు వచ్చిన అత్యవసర సమాచారంపై పిట్లం పోలీసులు వేగంగా స్పందించి ఓ మహిళ ప్రాణాలను కాపాడారు. రామాలయం చెరువులో దూకిన మహిళను స్థానిక ఎస్ఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో సురక్షితంగా బయటకు తీసి వెంటనే ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టి మహిళను చెరువులో నుంచి సురక్షితంగా రక్షించారు. అనంతరం ఆమెకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ స్పందిస్తూ సమస్యలకు ఆత్మహత్య ఎప్పుడూ పరిష్కారం కాదని, వ్యక్తిగత, కుటుంబ లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు నిరాశకు లోనుకాకుండా వెంటనే పోలీసులను లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు అండగా పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

## అలమయ్యగుట్ట హత్య కేసు

◆ భర్తను చంపిన భార్య రజిని అరెస్ట్

జగిత్యాల/జూలై 11/(జన సంఘర్షణ)




జగిత్యాల జిల్లాలోని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్పల్లి డిఎస్పి ఎ. రాములు కీలక వివరాలు వెల్లడించారు. నిన్న రాత్రి అలమయ్యగుట్టలో హత్యకు గురైన 35 ఏళ్ల ఇప్ప కాశిరాం కేసులో, అతడి భార్య రజినిని అరెస్టు చేసినట్లు తెలిపారు. డిఎస్పీ వివరించిన వివరాల ప్రకారం, ఇప్ప కాశిరాంకు 14 సంవత్సరాల క్రితం కోరుట్లకు చెందిన రజినీతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నారు. గత కొన్ని రోజులుగా కాశిరాం మద్యం తాగి వచ్చి భార్య రజినిని కొడుతూ, పిల్లలను ఇబ్బంది పెడుతున్నాడు. దీనివల్ల తమకు, పిల్లలకు సమస్యలు ఎదురవుతున్నాయని భావించిన రజిని, ఎలాగైనా భర్తను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. సుమారు 20 రోజుల క్రితం కర్రతో దాడి చేసి చంపడానికి ప్రయత్నించగా, ఇరుగుపొరుగు వారు కాపాడి, ఆసుపత్రికి తరలించి కాశిరాం ప్రాణాలు నిలిపారు.

# రూ.3.5 కోట్లతో ఎల్ఐసీ రిటైర్డ్ ఉద్యోగి పరార్..

- ఆందోళనలో ఏజెంట్లు
- సుమారు రూ. 3.50 కోట్లతో ఓ ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగి పరారయ్యాడు.
- ఈ ఘటన నగరంలో కలకలం సృష్టించింది...

నిజామాబాద్ క్రైం:/జూలై 11/(జన సంఘర్షణ)

నిజామాబాద్ నగరంలోని ఎల్ఐసీ కార్యాలయంలో.. పనిచేసిన హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్ ఇటీవల రిటైర్ అయ్యాడు. అయితే ఆయన గత రెండేళ్లుగా ఎల్ఐసీ ఏజెంట్ల వద్ద, కార్యాలయంలోని ఉద్యోగుల వద్ద అప్పులు చేశాడు. వారందరికీ రిటైర్మెంట్ అయిన మరుసటి రోజే డబ్బులు ఇస్తానని హామీ ఇచ్చాడు. ఇలా తనకు తెలిసిన రూరల్? ఎల్?ఐసీ ఏజెంట్ల వద్ద రూ.లక్షల్లో వసూలు చేశాడు. సదరు ఉద్యోగి రిటైర్మెంట్ అయిన రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు.

**గ్రాండ్గా రిటైర్మెంట్ ఫంక్షన్......**

అందరి వద్ద ఎక్కువ మొత్తంలో డబ్బులు అప్పుగా తీసుకున్న సదరు హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్ జూన్ 30వ తేదీన ఎల్ఐసీ కార్యాలయంలోనే తన రిటైర్మెంట్ ఫంక్షన్ను గ్రాండ్గా నిర్వహించాడు. అందరికీ రిటైర్మెంట్ డబ్బులు రాగానే అప్పులు తీర్చేస్తానని మాట ఇచ్చాడు. జూలై 1వ తేదీన అకౌంట్లో డబ్బులు పడగానే వాటిని డ్రా చేసుకొని ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి కనిపించకుండా పోయాడు. దీంతో అప్పటివరకు డబ్బులు చెల్లిస్తాడని ఆయనపై ఆశలు పెట్టుకున్న ఏజెంట్లు, తోటి ఉద్యోగులు హతాశు లయ్యారు. అయితే ఈనెల 2వ తేదీన ఫోన్ ఆన్ చేసిన సదరు రిటైర్డ్ ఉద్యోగి అందరికీ డబ్బులు కట్టే పరిస్థితుల్లో లేనని.. 20శాతం మాత్రమే ఇస్తానని చెప్పడంతో అందరూ ఆ కమిట్మెంట్కు ఓకే అయ్యారు. అనంతరం ఆయన తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి కనిపించకుండా పోయాడు.

**ముందుగానే ఇల్లు, పొలాల అమ్మకం....**

అయితే సదరు రిటైర్డ్ ఉద్యోగి ముందస్తు ప్రణాళిక ప్రకారం..తన ఇల్లు, పొలాలను విక్రయించినట్లు సమాచారం. నగరంలోని పంచముఖి హనుమాన్ టెంపుల్ వద్ద ఉన్న తన ఇంటిని, అలాగే భూములను ఎవరికీ తెలియకుండా అమ్మేశాడు. ఇదంతా ప్రణాళిక ప్రకారం చేశాడని ఏజెంట్లు ఆరోపిస్తున్నారు. రిటైర్మెంట్ డబ్బులు పడగానే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి వెళ్లిపోవడంతో ప్రస్తుతం ఏజెన్ల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. దీనిపై ప్రస్తుతం పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు.





# సామాన్యుడికి భారీ ఊరట.. 39 అత్యవసర మందులకు ధరలు నిర్ణయించిన కేంద్రం

న్యూఢిల్లీ/జూలై 11/(జన సంఘర్షణ)

న్యూఢిల్లీ: సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విస్తృతంగా వినియోగించే 39 అత్యవసర ఔషధాల చిల్లర ధరలను నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ అధికారికంగా నిర్ణయించింది. ఈ నిర్ణయంతో అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు, కంటి సమస్యలు, విటమిన్-డి లోపం వంటి అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మందులు నిర్ణీత ధరల్లోనే ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధర (వీఞా) కంటే ఎక్కువకు ఈ మందులను విక్రయించడానికి ఔషధ తయారీ సంస్థలు, పంపిణీదారులు, మెడికల్ షాపులకు అనుమతి ఉండదు. ఒకే మందుకు ప్రాంతాలవారీగా లేదా కంపెనీలవారీగా అధిక ధరలు వసూలు చేసే పరిస్థితులను నివారించడం, ప్రజలకు సరసమైన ధరల్లో మందులు అందుబాటులో ఉండేలా చూడడమే ఈ నిర్ణయం ఉద్దేశమని అధికారులు తెలిపారు.

**ఈ జాబితాలో ఏ మందులు ఉన్నాయి?**

ధరలు నిర్ణయించిన 39 ఔషధాల్లో ప్రధానంగా రక్తపోటు నియంత్రణ మందులు, మధుమేహ చికిత్స ఔషధాలు, కొలెస్ట్రాల్ తగ్గించే మందులు, గుండె జబ్బుల చికిత్సలో ఉపయోగించే మందులు, యాంటీబయాటిక్స్, కంటి చుక్కలు, విటమిన్-డి మందులు, క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కొన్ని ఔషధాలు కూడా ఉన్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రతిరోజూ వినియోగించే ఈ మందులపై ధరల నియంత్రణ వల్ల రోగులకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలగనుంది.



**మెడికల్ షాపులకు కీలక ఆదేశాలు దాడి....**

ఎన్పీపీఏ అన్ని ఔషధ తయారీ సంస్థలు, చిల్లర వ్యాపారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. నిర్ణయించిన ధర కంటే ఎక్కువకు మందులు విక్రయించకూడదని ఆదేశించింది. అలాగే ప్రతి మెడికల్ షాప్లో సంబంధిత మందుల ధరల జాబితాను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించడం తప్పనిసరి చేసింది. దీంతో వినియోగదారులు ధరలపై అవగాహన పొందడంతో పాటు అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట పడనుంది.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...**

ధరల నియంత్రణను ఉల్లంఘించి ఎక్కువ మొత్తాన్ని వసూలు చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్పీపీఏ హెచ్చరించింది. అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని వడ్డీతో సహా ప్రభుత్వ ఖజానాలో జమ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇందుకోసం నిత్యావసర వస్తువుల చట్టం--1955 నిబంధనలను అమలు చేస్తామని తెలిపింది. భవిష్యత్తులో ఈ జాబితాలోని ఔషధాలను మార్కెట్లోకి తీసుకువచ్చే సంస్థలు కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని పేర్కొంది.

**ముఖ్యమైన మందులు - కొత్త చిల్లర ధరలు విచ్చలవిడిగా....**

అమ్లోడిపైన్ ం టెల్మిసార్టన్ ం మెటోప్రోలోల్ జు= టాబ్లెట్ -- రూ.12.03?

అమోక్సిసిలిన్ ం క్లావులనేట్ డిస్పర్సిబుల్ టాబ్లెట్ -- రూ.27.31...

అమోక్సిసిలిన్ ం క్లావులనేట్ టాబ్లెట్ -- రూ.19.53

ఆస్పిరిన్ ం అటోర్వాస్టాటిన్ క్యాప్సూల్స్ -- రూ.3.67..

ఆస్పిరిన్ ం అటోర్వాస్టాటిన్ ం క్లోపిడోగ్రెల్ క్యాప్సూల్స్ -- రూ.8.86

అటోర్వాస్టాటిన్ ం ఎజెటిమిబ్ టాబ్లెట్ -- రూ.21.36 నుంచి రూ.31.73 వరకు...

ఆటోర్వాస్టాటిన్ ం క్లోపిడోగ్రెల్ టాబ్లెట్ -- రూ.14.87 నుంచి రూ.15.01 వరకు

టెల్మిసార్టన్ ం క్లోర్థాలిడోన్ టాబ్లెట్లు -- రూ.11.82 నుంచి రూ.21.42 వరకు

టెల్మిసార్టన్ ం సిల్నిడిపైన్ టాబ్లెట్ -- రూ.13.24...

విటమిన్-డి ఓరల్ సొల్యూషన్ -- రూ.15.88...

టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ -- రూ.60,238.27..

నెటార్సుడిల్ ం లాటానోప్రోస్ట్ కంటి చుక్కలు -- రూ.362.57....

ఇమాటినిబ్ ఓరల్ సొల్యూషన్ -- రూ.59.61...

దారునావిర్ ం రిటోనావిర్ ం డోలుటెగ్రావిర్ కాంబి కిట్ -- రూ.330.43

ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది రోగులకు అవసరమైన..... అత్యవసర మందులు సరసమైన ధరల్లో అందుబాటులోకి రావడంతో వైద్య ఖర్చుల భారం కొంత మేర తగ్గే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# పెళ్లి విందులో మటన్ పెట్టలేదని కత్తులతో దాడి చేసుకున్న బంధువులు..

బిహార్/జూలై 11/(జన సంఘర్షణ)

పెళ్లిలో మటన్కు బదులు చికెన్ వడ్డించడంతో బంధువులు కొట్టుకున్నారు. కత్తులు, కర్రలతో దాడి చేసుకోవడంతో 12 మంది గాయపడ్డారు. బంధువులందరి ఆనందోత్సహాల మధ్య జరుగుతున్న పెళ్లి వేడుకలో మటన్ కర్రీ చిచ్చు రేపింది. అప్పటి వరకు కళకళలాడిన పెళ్లి వేడుక ఉన్నట్టుండి హింసాత్మకంగా మారింది. పెళ్లి మెనూలో వధువు తరపు మటన్ కర్రీ వడ్డించలేదని వరుడి తరపు బంధువులు గొడవకు దిగారు. ఈ గొడవ చిలికి చిలికి గాలివానలా మారి ఇరువైపుల వారు ఒకరిపై మరొకరు కత్తులు దూసుకునే వరకు వెళ్లింది. ఈ ఘటనలో 12 మందికి తీవ్ర గాయాలు కాగా వారందరని ఆసుపత్రికి తరలించారు. క్షణాల్లో రణరంగాన్ని తలపించిన ఈ ఘటన బిహార్ లో చోటు చేసుకుంది.

**అసలేం జరిగిందంటే?:....**

బిహార్కు చెందిన మహ్మద్ అన్వర్ కుమారుడు మహ్మద్ అబ్దుల్లా అలియాస్ చాంద్కు మహ్మద్ జావేద్ అలియాస్ మోటో కుమార్తెకు రెండు రోజుల క్రితంపెళ్లి జరిగింది. పెళ్లి కార్యక్రమం అంతా హాయిగా సాగుతున్న క్రమంలో భోజనాలు మొదలయ్యాయి. అయితే భోజనాల్లో చికెన్ వడ్డించడంతో వరుడి తరపు వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు 'మటన్' విందు ఇస్తామని వధువు తరపు



వారు తొలుత మాకు చెప్పారని తీరా ఇప్పుడు చికెన్ వడ్డించడం ఏంటని వరుడి తరపు వారు ప్రశ్నించారు. ఈ



క్రమంలో వివాదం రాజుకోవడంతో ఇరువైపుల వారు కర్రలు, కుర్చీలతో కొట్టుకున్నారు. ఈ గొడవకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్గా మారాయి. ఈ వీడియోల్లో కొందరు వ్యక్తులు అతిథులపై కర్రలతో దాడి చేయడం, ఒకరు ఏకంగా కత్తిలైఫ్ స్టైల్ పట్టుకుని బెదిరించడం కనిపించింది. అయితే పెళ్లి కూతురు కుటుంబ సభ్యులే తమ బరాత్లపై దాడి చేశారని పెళ్లి కొడుకు తరపు వారు ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



# చేనేత సహకార సంఘు ఎన్నికల్లో గెలుపొందిన వారికి ఘన సన్మానం

బోధన్/జూలై 11/(జన సంఘర్షణ)



బోధన్ పట్టణంలో చేనేత సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. సుమారు 60 ఏళ్ల క్రితం చేనేత సహకార సంఘం ఏర్పాటు కాగా పలుమార్లు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. 298 ఓటర్లు రుద్రూర్, బోధన్, రెంజెల్, కోటగిరి, వర్ని, మోస్రా మండలాలకు చెందిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందు తరలివచ్చారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన వారికి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# న్యాయవాదులు వృత్తి తో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలి

- ప్రధాన జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి జె.వి.ఎన్. భారత


నిజామాబాద్ అర్బన్,/జూలై 11/(జన సంఘర్షణ)




న్యాయవాదులు తమ వృత్తితో పాటు ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రధాన జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి జె.వి.ఎన్. భారత లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రాంగణంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి 250 మందికి పైగా బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు హాజరై ఉచిత వైద్య సేవలను పొందారు. ఈ సందర్భంగా ప్రధాన జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి న్యాయవాదులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నీలకంఠ రావు మాట్లాడుతూ.. బార్ సభ్యుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మెడికవర్ హాస్పిటల్స్ ఈ శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.


# ప్రముఖ సింగర్ జానకి కన్నుమూత

ఆంధ్ర ప్రదేశ్/జూలై 11/(జన సంఘర్షణ )



ప్రముఖ సింగర్ ఎస్. జానకి కన్నుమూశారు. మైసురులో కార్డియక్ అరెస్ట్ తో ఆమె తుది శ్వాస విడిచారు. అనారోగ్యం, వయోభారం కూడా ఆమె మృతికి కారణంగా తెలుస్తోంది. ఎన్నో చిత్రాలకు ఆమె పాటలు పాడారు. ఎన్నో అవార్డులు అందుకున్నారు జానకి. ఆమె మృతి సినిమా రంగానికి తీరనిలోటు. జానకి మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నయుడు, సినిమా రంగ నిర్మాతలు, కళాకారులు. జానకి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## హ్యాండ్ పంపుల మరమ్మతులతో తాగునీటి సమస్య పరిష్కారం




ఈ రోజు సింగరేణి మండలం, అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అప్పాయిగూడెం, తులిస్య తండా, భిక్య తండా గ్రామాలలో ఉన్న హ్యాండ్ పంపులకు ఫ్లస్సింగ్ నిర్వహించి, పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టడం జరిగింది. దీర్ఘకాలంగా నెలకొన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ పనులు విజయవంతంగా పూర్తి చేయబడినాయి. దీంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి, చాలా కాలంగా ఉన్న మంచినీటి సమస్యకు స్వస్థి పలికింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్య రాణి, వార్డ్ సభ్యులు జార్పుల శాలి, వాంకుడోత్ రమేష్, అజ్మీరా మమత, మాలోత్ విజయ, బోర్ మెకానిక్ మోహన్ రావు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పంచాయతీ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. హ్యాండ్ పంపుల మరమ్మతులతో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామ పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

జన సంఘర్షణ

ఆదివారం
12 జులై 2026

# కోటగిరిలో బంగారు గొలుసు, 40,000.నగదు చోరీ

కోటగిరి జూలై 11/(జన సంఘర్షణ)



కోటగిరిలోని ఓ ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చూరికి పాల్పడ్డారు పోలీసులు కేసు యొక్క వివరాలు ఏమనగా పిర్యాది దొప్పలపూడి చందన,తండ్రి: శ్రీధర్, వయస్సు: 34 సంవత్సరాలు, కోటగిరి గ్రామం అను ఆమె తేదీ 01.06.2026 సాయంత్రం 16:30 గంటలకు ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్ళింది ఈరోజు తేదీ 11.07.2026 ఉదయం 08:00 గంటలకు ఇంటికి వచ్చి చూసే సరికి వారి ఇంటి తాళం పగులకొట్టబడి ఉంది. గుర్తు తెలియని దొంగలు వారి ఇంటి లోని బీరువా తాళం పగులకొట్టి అందులో ఉన్న 2 తులాల బంగారు గొలుసును, కొంత నగదును దొంగిలించారు. దొంగిలించబడిన ఆస్తి విలువ సుమారు రూ. 40,000/- ఉంటుంది పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టారు.

# బి ఆర్ ఎస్ కార్యకర్తలు సర్ సర్వేలో చురుకుగా పాల్గొనాలి

కోటగిరి/ జూలై 11/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ కార్యకర్తలు సర్ సర్వే లో చురుకుగా పాల్గొనాలి అని కోటగిరి మండలం బి ఆర్ ఎస్ నాయకులు మోరే కిషన్ తేల రవికుమార్ పిలుపునిచ్చారు శనివారం కోటగిరి మండల కేంద్రంలోని వివిధ బూతులలో సర్ సర్వేలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. సర్వే పారాలను అందించారు పూర్తిచేసిన సర్వే పారాలను బిఎల్ఓ లకు అందించారు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే పారాలను పంపిణీ చేయడంతో పాటు వాటిని పూర్తి చేయడం పట్ల అవగాహన కలిగించాలి అని సూచించారు. సర్ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తలు తీసుకోవాలి అన్నారు పార్టీ బూతుల వారిగా కేటాయించిన బిఎల్ఏలు తప్పనిసరిగా రోజువారి సర్వేలో భాగస్వాములు కావాలి అని అన్నారు విఠలేశ్వర ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సర్వేను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు వడ్ల ఉమాకాంత్, గంగా ప్రసాద్ గౌడ్, యోగేష్ మంగలి విట్టల్ సందీప్ మంజునాథ్ మాస్కుల దత్తు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇవ్వడం లేదని పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన వలస కూలీలు..




బోధన్../ జూలై 11/( జన సంఘర్షణ)

ఉపాధి కోసం యూపీ నుంచి తెలంగాణకు వచ్చిన వనస కూలీల తమకు రావాల్సిన డబ్బులు చెల్లించకుండా ఏడాది కాలంలో వేధిస్తున్నారని ఆరోపిస్తూ బోధన్ రూలర్ పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించారు. వరి నాట్లు వేసి ఆ తర్వాత మొత్తం 2 లక్షల రూపాయలు కూలీలు బకాయి రావాల్సిన ఉందని వాపోయారు. పలుమార్లు అడిగిన డబ్బులు చెల్లించ కపోవడంతో న్యాయం చేయాలని కోరుకుంటూ పోలీసులు ఆశ్రయించారు.

# చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా లోల శంకర్ ఎన్నిక, ముగిసిన పోలింగ్

బోధన్/జూలై 11/(జన సంఘర్షణ)



బోధన్ డివిజన్ చేనేత సహకార కార్మిక సంఘం ఎన్నికల కోలాహలం శుక్రవారంతో ముగిసింది. డైరెక్టర్ పదవుల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్కంఠభరితంగా పోలింగ్ నిర్వహించగా, సంఘం సభ్యులు అత్యంత ఉత్సాహంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో సంఘం అధ్యక్షుడిగా లోల శంకర్, ఉపాధ్యక్షుడిగా మొత్కూర్ నారాయణ ఎన్నికయ్యారు. వీరితో పాటు డైరెక్టర్లుగా పత్తి గంగారాం, మొత్కూర్ లక్ష్మణ్, శ్యామ్ సుందర్, మొత్కూర్ సాయిలు, తాటిపాముల విజయ్, మొత్కూర్ కళావతి, లక్ష్మి విజయం సాధించారు. నూతనంగా ఎన్నికైన విజేతలను పలువురు ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, సంఘ సభ్యులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త పాలకవర్గం చేనేత కార్మికుల సంక్షేమం, సంఘం అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగియడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రేమ-శాంతి-సోదరభావంతోనే నవ సమాజ నిర్మాణం సాధ్యం

- కృపాల్ సింగ్ సోడి
- సద్భావన ఫోరం నిజామాబాద్ ఆధ్వర్యంలో సమావేశం - మానవత్వమే గొప్ప మతమని పిలుపు....

బోధన్, /జూలై 11 /(జనసంఘర్షణ)

ప్రేమ, శాంతి, సోదరభావం అనే విలువలతోనే సమానత్వం, స్వేచ్ఛ, శాంతి నెలకొన్న నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పి.ఆర్.టి.యూ తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షుడు, ధార్మిక్ మంచ్ జిల్లా కో-కన్వీనర్ కృపాల్ సింగ్ సోడి పేర్కొన్నారు. శనివారం బోధన్ రోడ్డులోని లిమ్రా గార్డెన్‌లో సద్భావన ఫోరం నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రేమ సమాజానికి పునాది, శాంతి ప్రగతికి సోపానం, సోదరభావం సమాజానికి బలం" అని అన్నారు. మానవత్వానికి మించిన మతం లేదని, ప్రేమకు మించిన భాష లేదని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ప్రేమతో ఆలోచించి, శాంతిని ఆచరించి, సోదరభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. విద్య, ఆరోగ్యం, సమాన అవకాశాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమాజంలోని ప్రతి వ్యక్తి తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఆపదలో ఉన్నవారికి, పేదలకు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సహాయం చేయడం, చిన్నారులు, వృద్ధుల పట్ల ఆప్యాయత చూపించడం, హింసకు దూరంగా ఉండి వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని తెలిపారు. మదర్ థెరిసా తన జీవితాన్ని అనాథల సేవకు అంకితం చేసి మానవత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచారని, మహాత్మా గాంధీ ప్రేమ, అహింస, శాంతి మార్గం ద్వారా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. కరోనా మహమ్మారి సమయంలో కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజలు పరస్పరం సహకరించుకోవడం నిజమైన సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, బంగారం సాయిలు, జమాతే ఇస్లామీ హింద్ ప్రతినిధి మాజిద్, డాక్టర్ సృజిల్ బాబు, రామ్ చందర్ గైక్వాడ్, లతీఫ్, నారాయణరెడ్డి, ప్రభుదాస్,




రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వియత్నాంలో బోల్తా పడ్డ బోటు

- 15 మంది తెలుగు వారు గల్లంతు
- కంట్రోల్ రూం ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం.....

హైదరాబాద్/జూలై 11/(జన సంఘర్షణ)





వియత్నాంలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన ఫూ క్వాక్ ఐలాండ్ సమీపంలో శనివారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు సముద్రంలో ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది భారతీయులు మరణించినట్టు తెలుస్తోంది. చని పోయిన వారిలో ఏపీ, తెలంగాణకు చెందిన టూరిస్టులు ఉన్నట్టు సమాచారం. కడపకు చెందిన శ్రీధర్, మచిలీ పట్నానికి చెందిన జయశ్రీ, కాకినాడకు చెందిన మరో యువకుడు మరణించగా, ఏపీకి చెందిన మరో నలుగురు గల్లంతైనట్టు సమాచారం. స్థానిక రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. రెస్క్యూ సిబ్బంది పలువురిని రక్షించగా వారి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు.

**విహార యాత్ర కోసం వెళ్లగా.....**

ప్రముఖ సెల్ ఫోన్ కంపెనీ తమ డిస్ట్రిబ్యూటర్లకు ఏర్పాటు చేసిన విహార యాత్రలో భాగంగానే వారంతా వియత్నాం వెళ్లినట్టు సమాచారం. మొత్తం 250 మంది భారతీయులు టూర్ కు తీసుకెళ్లగా వారిలో ఏపీకి చెందిన వారు 35 మంది, తెలంగాణకు చెందిన వారు 45 మంది ఉన్నట్టు తెలుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం ప్రమాదం జరిగిన సమయంలో ఆన్ థోయ్ సముద్ర ప్రాంతంలో అలలు తీవ్రంగా ఉన్నాయని, వర్షం లేకపోయినప్పటికీ సముద్రం అల్లకల్లోలంగా ఉందని పేర్కొంది.

**ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు....**

ప్రమాదంపై భారత రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా స్పందించింది. బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు హో చి మిన్ సిటీలోని భారత కాన్సులేట్ జనరల్ లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని పేర్కొంది. బాధిత కుటుంబ సభ్యులు హో చి మిన్ సిటీ కంట్రోల్ రూం 084362817930, 084915523714, 084334520414, కంట్రోల్ రూం 084913089165 నంబర్ లను సంప్రదిచ్చవచ్చని తెలిపింది.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం......**

వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మరణించారన్న సమాచారంపై ముఖ్యమంత్రి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు. ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తీసుకోవాలని, ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

# క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు లంచాలు తీసుకుంటున్నారు

- నేనేం చేయాలి... రుద్రూర్ ఎంపీడీవో బాలగంగాధర్ కీలక వ్యాఖ్యలు



రుద్రూర్ ఉమ్మడి మండలాల/జూలై 11/(జన సంఘర్షణ)

కింది స్థాయి అధికారులు మొదలుకొని ఉన్నత స్థాయి అధికారుల వరకు లంచాలు తీసుకొని చర్యలు తీసుకోవడం లేదంటూ, ఓ మండల అభివృద్ధి అధికారి కీలక వ్యాఖ్యలు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం అక్బర్ నగర్ గ్రామంలో ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు ఎవరిచ్చారు? గుడికి వెళ్లే దారిని కబ్జా చేసింది ఎవరు? వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అంటూ రుద్రూర్ ఎంపీడీవో బాలగంగాధర్ను, అక్బర్ నగర్ గ్రామానికి చెందిన కొందరు ప్రశ్నిస్తే. నేనేం చేయాలి గ్రామ కార్యదర్శిలు చేస్తున్న అక్రమాలను ఉన్నత అధికారుల వరకు తీసుకు వెళ్లాను కానీ వారు ఎవరు పట్టించుకోలేదు. గ్రామ కార్యదర్శులు కొంతమంది ఏ విధంగా అవినీతికి పాల్పడుతున్నారు. ఆ విషయాలను సమగ్రంగా ఉన్నత అధికారులకు నివేదిక ఇచ్చినప్పటికీ వారు స్పందించడం లేదు. మేం ఏం చేయాలి ఎంపీడీవో, తాసిల్దార్ ఖాళీ స్థలాలకు నెంబర్ ఇచ్చే అధికారం లేదు కదా. అంతా కార్యదర్శులు చూసుకుంటారు, ఓ ప్రైవేట్ వ్యక్తి వచ్చి ఇష్టం వచ్చినట్లు ఖాళీ స్థలాలకు ఇలా నెంబర్లు ఇస్తే మీరు ఎందుకు ఆయనని పట్టుకొని అడగలేదు, అసలు ఆ వ్యక్తిని చెట్టుకు కట్టేసి కొట్టాల్సి ఉంది, కానీ మీరు ఎందుకు ఆయనని ప్రశ్నించలేదు అని రుద్రూర్ ఎంపీడీవో బాలగంగాధర్ తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. కింది స్థాయి నుంచి మొదలుకొని డి ఎల్ టి ఓ, ,డిపిఓ వరకు లంచాలు తింటున్నారు. వారు చర్యలు తీసుకోవాల్సి ఉండగా, లంచాలు తీసుకుంటూ కిందిస్థాయి అధికారులకు సహకరిస్తున్నారు. మీరు కమిషనర్ కు ఫిర్యాదు చేయండి. కమిషనర్ గా మహిళా వచ్చారు. ఆమె తప్పకుండా మీకు న్యాయం చేస్తాది ,మీరు అక్కడికి వెళ్ళండి. కింది స్థాయి నుంచి మొదలుకొని ఉన్నత స్థాయి అధికారుల వరకు లంచాలు తీసుకుంటే తాము ఏం చేయాలి అంటూ తన ఆవేదన వెలగక్కారు. సెక్రటరీ లు సైతం పెద్ద ఎత్తున లంచాలకు ఎగబడుతున్నారు. కానీ మేము ఏమి చేయలేకపోతున్నాం. ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడమే తప్ప, తాము చేసేది ఏమీ లేదు. అందరూ దొంగలే అంటూ ఎంపీడీవో బాలగంగాధర్ వెల్లడించడం పట్ల ప్రభుత్వ కార్యాలయంలో ఏ విధంగా అవినీతి జరుగుతుందో ఆయన మాటల్లోనే తెలిసిపోయింది. ఇదండీ మన ప్రభుత్వ కార్యాలయం కొంతమంది అధికారులు కింది స్థాయి నుంచి, ఉన్నత స్థాయి అధికారుల వరకు లంచాలు తీసుకుంటున్న విషయాలు బహాటంగానే ఎంపీడీవో బాలగంగాధర్ వెల్లడించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి చోటు కల్పిస్తున్నట్లు ఇదే నిదర్శనం.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co